## కేంద్ర సాయుధ బలగాల్లో
# భారీగా ఉద్యోగ ఖాళీలు

- సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు
- యూపీఎస్సీ, ఎస్ఎస్సీ ద్వారా నియామకాలు
- ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు సత్వర చర్యలు
- రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి

2



WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, డిసెంబర్ 6, 2024 | సంపుటి - 21 | సంచిక 78 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## రోడ్లు, భవనాల నిర్మాణంలో
# దూకుడు

### ఒక వైపు నియామకాలు.. మరో వైపు ఉద్యోగులకు పదోన్నతులు

- హెరిటేజ్ నిర్మాణాల పునరుద్ధరణ..
- ఏడాది కాలంలో ఆర్ అండ్ బీ ప్రస్థానం..

4

### రాష్ట్ర రహదారుల పనుల్లో..

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారుల నిర్మాణానికి ప్రణాళిక, ప్రణాళికేతర నిధుల కింద రూ.3,725.22 కోట్లు మేరకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ నిధులతో కొత్తగా 769.35 కి.మీ. పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. వాటిలో 55 కిలో మీటర్ల పొడవు కలిగిన రహదారుల, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. వీటితో పాటు వివిధ రోడ్లు, వంతెనల పనులకు రూ. 433 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేసింది.

**హైదరాబాద్, డిసెంబర్ 5(నినాదం):**

"మన రోడ్లను నిర్మించింది మన సంపద కాదు... మన సంపదను నిర్మించింది మన రోడ్లు" అని అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడి అన్నారు. ఒక దేశాభివృద్ధిలో రహదారుల ఎంత కీలకమో ఆయన వ్యాఖ్యలు చెప్పకనే చెబుతున్నాయి. తెలంగాణలో ఏడాది క్రితం కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. మండలాల నుంచి జిల్లాలను కలిపే రహదారులు, జిల్లాల నుంచి రాష్ట్ర రాజధానిని కలిపే రాష్ట్ర రహదారులు, వివిధ జిల్లాల మీదుగా ప్రయాణించే జాతీయ రహదారుల నిర్మాణంలో జోరు కనిపిస్తోంది. ఏడాది కాలంలో రాష్ట్రంలో ఆర్ అండ్ బీ ప్రగతిని పరిశీలిస్తే..

**ఆర్అండ్బీ రూ.7,490కు**

ఈ ఏడాది రాష్ట్ర (2024-25) బడ్జెట్‌లో రహదారులు, భవనాల శాఖకు (ఆర్ అండ్ బీ) రూ.7,490కు కేటాయించారు. ఇందులో ఆర్ అండ్ బీకి రూ.5,790 కోట్లు, ఓఆర్ఆర్ కు రూ.200 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇది గతేడాది బడ్జెట్ కన్నా రూ.4,990 కోట్లు ఎక్కువ. ఈ ఏడాదిలో వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు పంచాయతీరాజ్, ఆర్ &బీ శాఖలు వెంటనే మరమ్మతులు చేపట్టాయి. ఆ పనుల అమలుకు ఒక నోడల్ ఏజెన్సీని నియమించడం రాష్ట్ర ప్రభుత్వం రహదారి భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతకు మచ్చు తునక.

**తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతో**

అనుసంధానం చేసేవి జాతీయ రహదారులు.. గత పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వంతో



## హరీష్ రావు
# అరెస్ట్

- కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం
- తక్షణం విడుదల చేయాలి రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, నినాదం:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

2లో..

## ఇందిరమ్మ ఇండ్లను
# ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

**అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత - మొదటగా ఇండ్ల కేటాయింపు**

- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్ధిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం




2

**హైదరాబాద్,డిసెంబర్ 5(నినాదం):**

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడిరచి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు.

# పల్లెలు
# పడకేస్తున్నయ్

### గ్రామాల్లో ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

### దగ్గు, సర్ది, జ్వరం బారిన జనం నిర్లక్ష్యం చేస్తే నిమోనియానే..!

- పగలు ఎండ, రాత్రి చలి
- ఏపీలో తుఫాను.. తెలంగాణలో ఈదురుగాలులు
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

**ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పల్లె జనం పడకేసింది. పగలు ఎండ, రాత్రి చలితో జనం రోగాల బారిన పడుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో జనాలు దగ్గు, సర్ది, జ్వరం,గొంతునొప్పితో ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ఏదో చిన్న అనారోగ్య సమస్యనే కదాని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని చిన్నారులు, వృద్ధులకు ఈ సీజన్‌లో ముప్పు పొంచి ఉందని వైద్యులు చెప్తున్నారు. చలికాలం ప్రారంభం నుంచి చలి తీవ్రత పెరుగుతూ ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. ఈ సీజన్‌లో ఎక్కువగా ప్రమాదకరమైన వ్యాధులు పొంచి ఉంటాయి.**

4



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

ప్రజలకు జలుబు, దగ్గుతో పాటు జ్వరాలు వస్తున్నాయి. అశ్రద్ధ చేస్తే అవి ముదిరిపోయి నిమోనియాగా మారే ప్రమాదం ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులకు నిమోనియా వస్తే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే జలుబు, దగ్గు జ్వరాలతో పాటు ఇన్‌ఫ్యెంజా కేసులతో బాధితులకు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే మరింత చలి తీవ్రత పెరిగి అక్కడి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దీనికి తోడు తుఫాన్ ప్రబావం మరింత ఆందోళనకు గురిచేస్తోంది, ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావంతో బారీ వర్షాలు కురుస్తుండగా తెలంగాణాలో ఈదురుగాలులు జనాలను అతలాకుతలం చేస్తున్నాయి. చిన్ని చిన్న ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా సరైన వైద్యం తీసుకోవాల్సిన అవసరం ఉంది.



## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

**ముంబై, నినాదం:**

2లో..

ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా
# మార్చేందుకు స్క్రాప్ పాలసీ

- రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు
- ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం

వివరాలు 2లో..

- రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు



ఎస్సై హరీష్ ఆత్మహత్య ఘటనలో
## యువతి అదుపులోకి..

2లో..

**హైదరాబాద్, నినాదం:** ములుగు జిల్లాలో ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్యలో ట్విస్ట్ చోటు చేసుకుంది. హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఏడు నెలల కిందట హరీష్‌కు ఓ యువతి అనుకోకుండా ఫోన్ చేయగా, మాటామాటా కలిసి.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ చాట్ చేసుకునేవారు.

నింగిలోకి దూసుకెళ్లిన
## పీఎస్ఎల్వీ-సీ59

ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్



2

## పోషకాహారంతో కూడిన
# భోజనాన్ని అందించాలి

### తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..

**హైదరాబాద్, నినాదం:**

2లో..

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది.



# హరీష్ రావు అరెస్ట్



**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %–% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

న్యూఢిల్లీ:

కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడిరచింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడిరచారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే.. అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అందులో అత్యధికంగా సీఆర్‌పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడిరచారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.



## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%పzజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ–శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## ఎస్సై హరీష్ ఆత్మహత్య ఘటనలో యువతిని అదుపులోకి..

హైదరాబాద్లో చదువుకునే ఆమె వారంలో రెండు రోజులు వాజేడుకు వచ్చి ఉండి వెళ్లేది.. కొంతకాలానికి యువతి బ్యాగ్రౌండ్ వెరిఫై చేయగా.. తను వేరే వాళ్లతో చనవుగా ఉన్నట్లు హరీష్ గుర్తించాడు. దీంతో తన ప్రవర్తన నచ్చక దూరంపెట్టాడు ఎస్సై. ఆపై వేరే యువతితో పెళ్లికి సిద్ధమైయ్యాడు. విషయం తెలుసుకున్న యువతి తనను పెళ్లి చేసుకోవాలని హరీష్ వెంటపడిరది. దీనికి హరీశ్ ఒప్పుకోకపోవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతాననంటూ బెదిరించింది. అధికారులకు తెలిస్తే పరువుపోతుందని మనస్తాపంతో హరీష్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ కుమారుడి మృతికి ఆ యువతే కారణమంటూ హరీశ్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో, ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిసెంబర్ 2వ తేదీ ములుగు జిల్లాలోని ముళ్లకట్ట సమీపంలోని ఓ రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని వాజేడ్ ఎస్ఐ హరీశ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తొలుత ప్రచారం జరిగింది. ఏటూరు నాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలకు దారి తీసింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు విచారణ చేసి అసలు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

**మొదటిపేజీ తరువాయి**





ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడిరచి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడిరచారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన ‘సిక్సర్’ వర్కౌట్ కావటంతో%ా% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%ా% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%ా% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

## సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

మీరట్, నినాదం:

మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరఫున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు. భారత్ కు తిరిగి వెళ్తానని తన సోదరుడు పట్టుబట్టడంతో అతడిని తప్పుడు కేసుల్లో ఇరికించారని సాద్ చెప్పారు.

# హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

హైదరాబాద్ :

మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడిరచారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడిరచారు.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

శ్రీహరికోట :

పీఎస్ఎల్వి సి–59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా–3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా–3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా–3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా–3 శాటిలైట్లతో%ా%ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ–59 రాకెట్ ప్రయోగం వాయిదా పడిరది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా–3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా–3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా–3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.



# రోడ్లు భవనాల నిర్మాణంలో దూకుడు..



తమకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించి నిధులు రాబట్టడంలో బీఆర్ఎస్ విఫలమైంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పలు మార్లు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావల్సిన నిధుల మంజూరుకు గట్టి ప్రయత్నం చేశారు. ఫలితంగా హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిపై 17 చోట్ల బ్లాక్ స్పాట్లను గుర్తించి రిపేర్ చేసేందుకు రూ.422.12 కోట్లను మంజూరు చేయించగలిగారు.

★ ఎన్.హెచ్.- 353C రహదారిలో సిరొంచ-ఆత్మకూర్ భాగానికి రూ. 662.67 కోట్లు, నల్గొండ పట్టణానికి వెలుపల నుంచి ఎన్.హెచ్.- 565 పై నకిరేకల్ - నాగార్జునసాగర్ వరకు నిర్మిస్తున్న 14.0 కి.మీ 4 వరుసల బైపాస్ నిర్మాణానికి రూ. 516.17 కోట్లను కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమైంది.

★ రాష్ట్ర ప్రగతికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించిన యుటిలిటీ ఛార్జీలు చెల్లించమని గత ప్రభుత్వం మొండికేయడంతో ప్రాజెక్టు ఆగిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో గత ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలను పునఃసమీక్షించి.. యుటిలిటీ ఛార్జీలు చెల్లిస్తామని ప్రజా ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి విన్నవించింది. దీంతో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు తిరిగి పట్టాలెక్కాయి. ఈ ప్రాజెక్టు పనులకు గుదిబండలా మారిన అటవీ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించింది. 95 శాతం భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకుపోయేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మించేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించడంతో పాటు డీపీఆర్ రూపొందించేందుకు కన్సల్టెన్సీ ఎంపికకు టెండర్లు పిలవడం పూర్తయింది. ఈ రెండు భాగాలు పూర్తయి అందుబాటులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు అగ్రస్థానంలో నిలబడుతాయనడంలో సందేహం లేదు.

★ సీఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) పథకం కింద రూ. 850 కోట్ల విలువైన 435.29 కి.మీ పొడవైన 31 పనులను కేంద్ర నుంచి మంజూరు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమైంది. ప్రస్తుతం ఆ పనులు పురోగతిలో ఉన్నాయి. సీఆర్ఐఎఫ్ కింద గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రూ. 850 కోట్ల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతమైంది.

★ వివిధ హెరిటేజ్ భవనాల మరమ్మతు, నూతన భవనాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్ అండ్ బీ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక మహబూబియా హాల్ ను మండలిగా మార్చేందుకు రూ. 49 కోట్లతో పునరుద్ధరణ పనులు ఆగాఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాగుతున్నాయి. ఈ భవనం వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి రానుంది. రాజ్ భవన్ ప్రాంగణంలోని మరో హెరిటేజ్ కట్టడం షామంజిల్ పునరుద్ధరణ పనులు రూ.7.62 కోట్లతో కొనసాగుతున్నాయి.

★ ప్రజలకు న్యాయం అందించడం అంటే.. మానవ విలువల సంరక్షణగా భావించాలని పెద్దలు చెబుతుంటారు. ఈ భావనను ప్రజలకు సవ్యంగా అందించాలంటే న్యాయాలయాలకు పటిష్టమైన మౌలిక వసతులు ఉండాలి. అందుకే జిల్లా కేంద్రాల్లో కోర్టు భవనాల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా 12 జిల్లా కేంద్రాల్లో జిల్లా కోర్టు కాంప్లెక్సుల నిర్మాణానికి రూ.1,053 కోట్లు కేటాయించి రూ.972 కోట్ల పనులకు పరిపాలనపరమైన అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఖమ్మం జిల్లా మధిరలో కోర్టు భవన నిర్మాణానికి రూ.24.50 కోట్లతో టెండర్లు పిలిచారు.

★ యువతను ప్రతిభావంతులను చేసి ప్రపంచంతో పోటీపడే శక్తిమంతులుగా, విజ్ఞానవంతులుగా నిలబెట్టేందుకు ప్రజాప్రభుత్వం అలుపెరగక కృషి చేస్తోంది. ఇందులో భాగంగా నల్గొండ, కోదాడ నియోజకవర్గాల్లో రూ.20 కోట్లతో స్కిల్ యూనివర్సిటీ పరిధిలో భవనాలు నిర్మిస్తోంది. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కొడంగల్, మంథని, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ.27.30 కోట్లతో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజుల నిర్మాణం ప్రారంభమైంది.

★ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 26 కోట్లు కేటాయించింది. సూర్యాపేట జిల్లాలో, కొడంగల్ నియోజకవర్గంలో వివిధ మౌలిక వసతుల కల్పనకు రూ.231 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలో వివిధ భవనాల మరమ్మతుల కోసం మరో రూ.20.18 కోట్ల కేటాయింపు పూర్తయింది.

★ విమానాశ్రయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావల్సిన 253 ఎకరాల భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేసింది.

★ ఆర్ అండ్ బీలో రిక్రూట్‌మెంట్ల కంటే రిటైర్మెంట్లే ఎక్కువ అనే నానుడు డిపార్ట్ మెంట్ సర్కిళ్లలో గతంలో వినిపించేది. అందుకు భిన్నంగా ప్రజాప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 156 ఏఈఈ పోస్టులకు పరీక్షలు నిర్వహించి నియామకాలు పూర్తి చేసింది. కొత్తగా నియమితులైన ఏఈఈలు తమకు కేటాయించిన స్థానాల్లో పనులు చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనలో తమవంతు పాత్ర పోషిస్తున్నారు. ఇవి కేవలం నియామకాలు మాత్రమే కాదు శాఖలో నూతన జవసత్వాలు నింపే సరికొత్త ఆరంభం. నియామకాల ప్రక్రియ ఇలాగే కొనసాగుతుందని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు శాఖలో పనిచేసే ఉద్యోగుల్లో ఎక్కడలేని సంతోషాన్ని నింపాయి.

★ సర్వీసు రూల్స్ లేక పదోన్నతులు, బదిలీలు లేక పదేళ్లగా శాఖ పరిధిలోని ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతం. గత ప్రభుత్వంలో నచ్చినోళ్లకు ప్రమోషన్, నచ్చకపోతే ట్రాన్స్ ఫర్ అనే సర్వీస్ రూల్ ఒక్కటే అమల్లో ఉండటంతో ఉద్యోగులు నిర్వేదంలో కూరుకుపోయారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత సర్వీసు రూల్స్ అమలు చేయడంతో ఏఈఈ మొదలు ఎస్ఈల వరకు ప్రమోషన్లకు మార్గం సుగమమైంది.

## కాంగ్రెస్ పదే పదే ఎందుకు విఫలమవుతోంది?

సంపాదకీయం

సార్వత్రిక ఎన్నికల్లో వంద స్థానాలు గెలిచి ఉత్తరాధిలో కొద్దిగా పుంజుకున్నట్టు కనిపించిన కాంగ్రెస్ కు మళ్లీ దెబ్బ మీద దెబ్బ. ఎంత బలంగా జనంలోకి వెళ్లినా బీజేపీ ముందు నిలువ లేకపోతోంది. ఆ పార్టీ విజయ పరంపరను అడ్డుకోవటంలో ఘోరంగా విఫలమవుతోంది. గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మళ్లీ మళ్లీ గెలుస్తోంది. పైగా, గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు సాధిస్తోంది? ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు మంచి ఉదాహరణలు. అంతకు ముందు మధ్యప్రదేశ్. కాంగ్రెస్ గెలుస్తుంది అనుకున్న చోటల్లా ఓటమి పాలవుతోంది. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? కాంగ్రెస్ ఎప్పటికైనా అధికారం చేజిక్కించుకోగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాజా సమావేశంలో పాల్గొన్నఅందరిలోనూ ఈ ప్రశ్నలే. వారు సాధారణ నేతలు కాదు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఈ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చను చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి ముగించారు. ఇది చాలా రొటీన్ గా జరిగేదే. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఈ కమిటీల వల్ల ఏమి జరుగుతుందుతో ఎవరికీ తెలియదు. మరోవైపు, బీజేపీ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో ఎన్నికలు సదా సిద్ధంగా ఉంటుంది. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఈ కసి ఏ కోశానా కనిపించదు. కనీసం ఒక ఏడాది ముందైనా మనం ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోడీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదనే విషయం ఖర్గే మాటల ద్వారా స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ వద్ద ఎప్పుడూ ఒకటికి మించిన వ్యూహాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. వివిధ రూపాలలో ఉన్నఆ పార్టీ క్యాడర్ నిరంతరం ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో నిమగ్నమై ఉంటాయి. వీటన్నిటికి తోడు ప్రధాని మోడీ కేంద్రంగా అభివృద్ధి మంత్రాన్ని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయి స్తూనే ఉంటాయి ఆ పార్టీ శ్రేణులు. అన్నిటికి మించి పార్టీకి పుష్కలంగా నిధులున్నాయి. వెరసి, గెలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కించుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఇక. కాంగ్రెస్ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆ పార్టీ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హర్యానలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హర్యానా వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు?అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు? అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది.

అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ పుట్టిందని జనం అనుకుంటారా? బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్ధాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్ధాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. ఓటమి పాలైనపుడు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సంస్థాగతంగా చేయాల్సిన పెను మార్పులను సూచిం చేందుకు గతంలో ఆంటోనీ, అహ్మద్ పటేల్ లాంటి వారితో కమిటీలు వేసినా వారి సూచనలు అమలు అయిన దాఖలాలు లేవు. ముఠాతత్వం, కుమ్ములాటలు కూడా ఒక కారణమని చెప్పిన ఖర్గే పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారో ఎవరు చెప్పగలరు? కాంగ్రెస్‌లో యథాతథ పరిస్థితిని ఆకాంక్షించేవారే ఎక్కువ ఉండడం, సమూలంగా మార్పులు చేసేందుకు పార్టీ అగ్రనేతలు సాహసించకపోవడం వల్ల ఆ పార్టీ బీజేపీని ఢీకొనే శక్తిగా ఆవిర్భవించ గలదన్న నమ్మకాలు కలగడం లేదు. అందుకు ప్రధాన కారణం వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పార్టీలో తుక్కూ, తుప్పూ బాగా పేరుకుపోయి ఉండడం. అంతే కాదు, ఎన్నికలు లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం చాలా స్తబ్దంగా ఉంటుంది. ఆ సమయాన్ని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నేతలు జనంలో కనపడతారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న విషయంలో కాంగ్రెస్ చూపే అధారాలను ప్రజలు విశ్వసించేలా చేయనంతవరకూ ఈవీఎంలపై ఎన్ని ఆరోపణలు చేసినా ఫలితం ఉండదు. పోలింగ్ బూత్ స్థాయి ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి అని ఖర్గే ఆలస్యంగానైనా గ్రహించారు. బీజేపీ సిద్ధాంతం మంచిదా కాదా అన్నది వేరే చర్చ. ఆ పార్టీ తన సొంత ఓటు బ్యాంకు నిర్మించుకుంటూ, పెంచుకుంటూ పోతోంది. కాంగ్రెస్ పూర్తిగా బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆధారపడుతోంది. తన ఓటు బ్యాంకును తానే స్వంతంగా నిర్మించుకోనంతవరకూ కాంగ్రెస్ భవిష్యత్తు అగమ్యగోచరమే.

## సంచలనం రేపుతోన్న హరీష్ ఫోన్ ట్యాపింగ్ కేసు

హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదైంది. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు ఫైల్ చేశారు. హరీష్‌తోపాటు ట్యాపింగ్ కేసులో నిందితుడైన రాధాకిషన్ రావుపై 120 బీ, 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు పెట్టారు. పక్కా ఆధారాలతో అన్నీ జనం ముందు ఉంచింది. ఇప్పుడు కేసు ఆ దిశగానే ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. గత నెల 18న సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్రపై వివరాలు పోలీసులకు అందించారు. గతంలో ఓసారి డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ఈయన ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించి తర్వాత వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను హరీష్ రావు ట్యాప్ చేసినట్టు పేర్కొన్నారు చక్రధర్ గౌడ్. ఆయన ఇచ్చిన ఆధారాలను స్వీకరించిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే హరీష్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేసు ఫైల్ అయింది. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని చక్రధర్ గౌడ్ కీలక విషయాలను పోలీసులకు వివరించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటలో వార్ రూం ఏర్పాటు చేశారు ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు. తర్వాత తన ఫోన్ ట్యాప్ చేశారని అంటున్నారు చక్రధర్ గౌడ్. హరీష్ రావు దగ్గరుండి ఇదంతా చేయించారని ఆరోపించారు. ఆయనకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని కక్షగట్టి ఇలా చేశారని, ఆయన్ను జైల్లో వేయాలని కోరారు. 2023 నుండి ఇప్పటిదాకా ఫోన్ ట్యాపింగ్ పైన కొట్లాడుతున్నానని, గతంలో డీజీపీకి వినతిపత్రం ఇచ్చానని చెప్పారు. న్యాయం జరగకపోవడంతో కోర్టుకు వెళ్లానన్నారు. తన ఇంట్లో 20 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, రాధాకిషన్ రావు చంపుతా అని బెదిరించాడని తెలిపారు. తన మీద అత్యాచారం కేసు, ఉద్యోగాల మోసం కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. హరీష్ రావు ఎన్నో కుటుంబాలను, వ్యాపారస్తులను లొంగదీసుకున్నారని, తన మీద 6 కేసులు పెట్టించారని ఆరోపించారు చక్రధర్ గౌడ్. అనేక ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేశారని అన్నారు. హరీష్ రావుతో తనకు ప్రాణహాని ఉందని డీజీపీకి విన్నవించుకున్నానని, ఆయనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి అని చెప్పారు.

బీ ఆర్ఎస్ హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకుల ఫోన్లను విచ్చలవిడిగా ట్యాప్ చేశారని,కేటీఆర్, హరీష్ రావు సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది కాంగ్రెస్ నేతల వాదన. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని, నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థను ఎలా తప్పుదారిన వాడుకున్నారో ఇదే నిదర్శనమని విమర్శించారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించడమే కాకుండా ప్రత్యేక పరికరాలు తెప్పించి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా హరీష్ రావుపై కేసు నమోదు కావడంతో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. కానీ, ఆయన మాత్రం ఇది అక్రమ కేసుగా కొట్టిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయనే ఓ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎవరేమన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

...





## పల్లెలు పడకేస్తున్నయ్..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే కుటుంబ సభ్యులందరిని చుట్టుముట్టేస్తోంది. అయితే రాష్ట్రంలో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా కేసులు తగ్గుముఖం పడుతుండగా, చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చలి తీవ్రత పెరుగుతుండటంతో అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ప ల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### వాతావరణ మార్పులపై అప్రమత్తత అవసరం..

వాతావరణంలో చోటు చేసుకునే మార్పులతో వీచే చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతిహీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. చేతులపై పగుళ్ళ మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడే సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతున్న తెలుస్తోంది.



### అస్తమా ఉన్నోళ్లుకు అవస్థలే...

అస్తమా, న్యుమోనియా, సిఒపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడే వారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి...

చలికాలం వచ్చిందంటే చాలు గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాల్సిందే....బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు సైతం ఈ కాలంలో అప్రమత్తంగా ఉండాలని, మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దని, పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలని, గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలని, చలిగాలి ఉన్న సమయంలో పిల్లలు, వృద్ధులు బయట తిరగొద్దని వైద్యులు సూచిస్తున్నారు.

### ప్రతి రోజు నీరు వేడిచేసి తాగాలి...

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్న వారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలని, వెచ్చని దుస్తులు, శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దని, గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలని, ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దని, వేడి ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. ఇఎన్‌టి సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలని సూచిస్తున్నారు.

### తుఫాన్ ప్రభావంతో..

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ తెలంగాణాపై ప్రభావం చూపుతోంది. తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో బారీ వర్షాలు కురుస్తుండగా తెలంగాణాలో ఓ మోస్తరు వర్షాలతో పాటు ఈదురు గాలులు వీస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లటి ఈదురు గాలులు వీస్తుండటంతో చిన్న పిల్లలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి, ముఖ్యంగా జలుబు, దగ్గుతో పాటు జ్వరాల బారిన పడుతున్నారు. దీనికి తోడు రోజురోజుకు ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి చేరుకోవడం, చలి తీవ్రత పెరుగుతుండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు కన్పిస్తున్నాయి, వాతావారణంలో ఏర్పడుతున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### అందినంత దండుకుంటున్న ఆర్ఎంపీలు..

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఏజెన్సీ గ్రామాల్లో వందలాదిమంది దగ్గు, సర్ది, గొంతునొప్పి, జ్వరాలతో బాధపడుతున్నారు. వీరంతా తమ తమ గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేక దగ్గరలో ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయించడంతో వారు అందినంత దండుకుంటున్నారు. ఇష్టానుసారంగా మందులు ఇచ్చి వేలాది రూపాయలు గుంజుతున్నారు. అచ్చిరాని వైద్యంతో పేదలను పీల్చుకుంటున్నారు. వేలాది రూపాయల మందులు ఇచ్చి జేబులు నింపుకుంటున్నారు. తీరా సమయానికి పేషంట్ సీరియస్ అయితే చేతులెత్తేస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతుండటంతో చాలామంది రోగులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేకపోతున్నారు. స్థానికంగా ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు సాఫీగా సాగాలి

- ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
- నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు
- ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
- 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు
- ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం సమీక్ష



అమరావతి : ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిం దన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగ కుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడింది. నిబంధనల ప్రకారం తేమ శాతం 17 అయితే.. దీనికి మరో 5 శాతం కలిపి రైతులకు మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని మిల్లర్లను ప్రభుత్వం ఆదేశం చింది. రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై చర్యలు తీసుకుంటు న్నామని హెచ్చరించింది.ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కంకిపాడు మండలంలో ఆకస్మికం గా పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ, నగదు చెల్లింపు ప్రక్రి యపై రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ అవస్థలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, వ్యాపా రులు కుమ్మక్కై ధాన్యం ధరను తగ్గిస్తున్నారని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తేమ నెపంతో మద్దతు ధర కంటే మూడు వందల మేర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై ఏపీ ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. వికేం ద్రీకరణ విధానంలో రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈ- పంట, ఈకేవైసీ ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కామన్ వెరైటీ ధాన్యం కనీస మద్దతు ధర రూ.2, 300, గ్రేడ్ ఏ రకం కనీస మద్దతు రూ.2,320 చెల్లించాలని స్పష్టం చేసింది. ఖరీఫ్ సీజన్‌లో 37లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నం. | ఎన్‌పిఏ తేదీ & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. హెచ్.ఎస్. సౌండ్స్ ట్రేడింగ్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, 20-4-38/9, చార్మినార్ బస్టాండ్ లోపల, షా అలీ బండ, హైదరాబాద్- 500002. 2. అంజుమ్ ఫాతిమా, 23-1-1108, పంచ్ మొహల్లా, మొఘల్‌పురా, చార్మినార్, హైదరాబాద్-500002. 3. మొహ్మద్ హష్మత్ అలీ, 23-1-1108, పంచ్ మొహల్లా, మొఘల్‌పురా, చార్మినార్, హైదరాబాద్-500002. | 3250310 | ఎన్‌పిఏ తేది 02-10-2024. డిమాండ్ నోటీసు తేది 25-11-2024 | 25-11-2024 నాటికి రూ. 17,08,157.94 మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగీక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

సెక్యూరిటీ షెడ్యూల్: హైదరాబాద్, మొఘల్‌పుర, పంచ్ మొహల్లా వద్ద ఉన్న 50.00 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 23-1-1108 గల గృహములోని పోర్షన్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, ఇం.నెం. 23-1-1108లోని పోర్షన్ & లేన్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు (రోడ్డు వెడల్పు తరువాత).

తేది: 06-12-2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నం. | ఎన్‌పిఏ తేదీ & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ కృష్ణ లారీ ట్రాన్స్‌పోర్ట్, ప్లాట్ నెం.21 ఇపి, లెక్చరర్స్ కాలనీ, హయత్‌నగర్, ఐసిఐసిఐ బ్యాంక్, హైదరాబాద్-500070, తెలంగాణ. మరియు 4-9-772, ప్లాట్ నెం.16, రోడ్ నెం.1, పవనగిరి కాలనీ, హైదరాబాద్-500070. 2. బొంగు అనురాధ, 4-9-772, ప్లాట్ నెం.16, రోడ్ నెం.1, పవనగిరి కాలనీ, హయత్‌నగర్, లక్ష్మి రియల్ ఎస్టేట్ ఆఫీస్ సమీపాన, హైదరాబాద్-500070, తెలంగాణ. 3. బొంగు సాయిలు, 4-9-772, ప్లాట్ నెం.16, రోడ్ నెం.1, పవనగిరి కాలనీ, హయత్‌నగర్, లక్ష్మి రియల్ ఎస్టేట్ ఆఫీస్ దగ్గర, హైదరాబాద్-5700070, తెలంగాణ. 4. బొంగు కిరణ్ కుమార్, 4-9-772, ప్లాట్ నెం.16, రోడ్ నెం.1, పవనగిరి కాలనీ, హయత్‌నగర్, లక్ష్మి రియల్ ఎస్టేట్ ఆఫీస్ దగ్గర, హైదరాబాద్-500070, తెలంగాణ. 5. బొంగు అనురాధ, ప్లాట్ నెం.21 ఇపి, లెక్చరర్స్ కాలనీ, హయత్ నగర్, ఐసిఐసిఐ బ్యాంక్, హైదరాబాద్, తెలంగాణ- 501218. 6. బొంగు సాయిలు, ప్లాట్ నెం.21 ఇపి, లెక్చరర్స్ కాలనీ, హయత్ నగర్, ఐసిఐసిఐ బ్యాంక్, హైదరాబాద్, తెలంగాణ-501218. 7. బొంగు కిరణ్‌కుమార్, ఇం.నెం.4-9-772, ప్లాట్ నెం.16, పవనగిరి కాలనీ, రోడ్ నెం.1, హయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-501218. | 4826793 & 12211861 | ఎన్‌పిఏ తేది 02-09-2024. డిమాండ్ నోటీసు తేది 25-11-2024 | 25-11-2024 నాటికి రూ. 26,68,936.80 మరియు వాస్తవముగా విడిపించుకునేంత వరకు అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగీక ఖర్చులు, వ్యయాలు & ఛార్జీలు మొదలైనవి |

సెక్యూరిటీ షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి (ఈస్ట్), సబ్-జిల్లా హైదరాబాద్-ఈస్ట్ పరిధిలోని జి.హెచ్.ఎం.సి. పరిధిలో ఎల్.బి.నగర్ సర్కిల్-3 క్రింద బ్లాక్ నెం.9, వార్డు నెం.4 పరిధిలో రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, బాగ్ హయత్‌నగర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 190లోని 125.4 చ.మీ.లకు సమానమైన లేదా 150 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 16 (పడమర భాగము) గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 25 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 16 (తూర్పు భాగము), పడమర: ప్లాట్ నెం.15.

తేది: 06-12-2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు పుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్ జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) (రూల్-8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు పుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది) (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు క్రింద తెలుపబడమైనది) అయిన మిమ్మల్ని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు ఎల్ఏఎన్ | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 606107210306314 1. అమితినేని అమర్ బాబు తండ్రి నాగేశ్వర్ రావు 2. అమితినేని అనుష తండ్రి మొక్కపాటి రాంబాబు 3. Xenex ఆటోమోటివ్ PVP లిమిటెడ్ | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి మండలం, హైదర్ నగర్, వసంతనగర్ వద్ద ఉన్న ఎస్.నెం. 145లోని 257.30 చ.గ.లు లేదా 215.10 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి & ఓజి గ్రౌండ్ & మూడు అప్పర్ అంతస్తులు కలిగి ఉన్న 5500 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ప్లాట్ నెం.879 పై నిర్మించబడిన పిటిఐఎన్ నెం. 1141605305 గల ఇంటి నెం. 16-3-వి/879 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 866, తూర్పు: ప్లాట్ నెం. 878, పడమర: 60' వెడల్పు రోడ్డు. | 16.09.2024 రూ.2,02,50,568/- (రూ. రెండు కోట్ల రెండు లక్షల యాభై వేల ఐదు వందల అరవై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ | 04.12.2024 |

సం/-
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 04.12.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు పుల్లరన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో
# శాస్త్రోక్తంగా అనాథప్రేత సంస్కరణలు



**అమరావతి:** శ్రీశైల మహాక్షేత్రంలో శివైక్యం పొందిన వారి అంత్యక్రియలను గౌరవ ప్రదంగా నిర్వహించేందుకు అవసరమైన కైలాస రథాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఈవో చంద్రశేఖర్ ఆజాద్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పరిధిలో దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బందితో పాటు స్థానికులు, భక్తులు మరణించిన సందర్భాల్లో పార్థీవ దేహాన్ని శానిటేషన్ ట్రాక్టర్లలో తీసుకువెళ్లడం బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారు లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి.. కైలాస రథం ఏర్పాటుకు అవసరమై న చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అప్పటి వరకు నూతనంగా ఓ ట్రాక్టర్ వాహనాన్ని ఏర్పాటు చేసి అంతిమయాత్రలకు అనుమతించాలని సూచించారు. అదే విధంగా క్షేత్ర పరిధిలో మరణించిన వారిని ఖననం చేయడానికి మాత్రమే అనుమతులు ఉన్నాయని, పూడ్చడంతో పాటు సమాధులు నిర్మాణాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. కాశీ మహాక్షేత్రంలో కూడా మృతదేహాలను కేవలం ఖననం చేస్తున్నారని.. అదే విధంగా పలు అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా పూడ్చడం వంటి సాంప్రదాయాన్ని నిలిపివేస్తున్నారన్నారు. మృతదేహాలను పూడ్చి సమాధులు నిర్మించదలచిన వారు క్షేత్రానికి దూరంగా ఉండే గ్రామాల్లో అంత్యక్రియలు చేసుకునేందుకు కూడా దేవస్థానం వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మల్లమ్మ కన్నీరు డంపింగ్ యార్డు వద్ద 50 సెంట్ల స్థలాన్ని ప్రత్యేకంగా స్మశానవాటికకు కేటాయించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వామిఅమ్మవార్ల దర్శనార్థం కాలినడకన వస్తూ మార్గమధ్యలో శివైక్యం చెందిన వారి బంధుమిత్రులకు సమాచారం అందించి వారి స్వస్థలాలకు మృతదేహాన్ని ఉచితంగా చేరవేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా శివ సన్నిధిలో ప్రాణాలు కోల్పోతున్న సాధువులు, యాచకులు, అనాధుల మృతదేహాల అంతిమయాత్రను దేవస్థానం బాధ్యతా హిందూ సాంప్రదా యం ప్రకారం పురోహితులచే అంతిమ సంస్కారాలన్నీ శాస్త్రోక్తంగా నిర్వహిం చేందుకు ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో ఆజాద్ తెలిపారు. ఇలాంటి మహత్కార్యాన్ని తలపెట్టిన దేవస్థానం వారికి ధన, వస్తు రూపేణ విరాళాలు ఇచ్చేందుకు దాతలు నేరుగా ఈవో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దు

- ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, పార్థసారథి వెల్లడి



**అమరావతి:** జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్ , పార్థసారథి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. ధాన్యం తేమ శాతం 17% నుంచి 25% వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల దగ్గర్నుంచి ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మిల్లర్లు ఎవరైనా సరే తేమ శాతం ఎక్కువ ఉందని రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాల్లో వారితో పాటు మిల్లర్లు కూడా ఒకళ్ళు అందుబాటులో ఉండాలన్నారు. తేమశాతం పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. గత వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు గాని డబ్బులు రైతులు ఎకౌంట్లో పడేవి కాదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వస్తున్నామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. వర్షాలకు రైతులు కొంతమంది ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పంట కొనుగోలు చేస్తున్నామన్నారు. మిల్లర్లు అవకతవకలు చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. రైతులెవరు నష్టపోవద్దని.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు కూడా డబ్బులు పడతాయో లేదో తెలిసేది కాదన్నారు. వైసీపీ పార్టీ నాయకులు బ్రోకర్లు అవతారమెత్తి రైతులను మోసం చేశారని నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేమూరు నియోజకవర్గంలో పట్టపగలే లైట్లు వెలుగుతుండడంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా పగటి పూట విద్యుత్ దీపాలు వెలగడాన్ని ఫోటోలు తీసి పంపిస్తున్నారని తెలిపారు. విద్యుత్‌ను అవసరాల మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్‌ను వృథా చేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగటి పూట కూడా విద్యుత్ దీపాలు వెలగడంతో సంస్థపై భారం పడుతోందన్నారు. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# ఎఫ్ఐఆర్ లో ఏ1గా జగన్ రెడ్డి ఉండాల్సింది

## కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి

అమరావతి, డిసెంబర్ 5 (ఆర్ఎన్ఎ):కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయటపెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయ సాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు. కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు. రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా? ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి... అని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

# ఏపీ ప్రభుత్వంతో గూగుల్ మధ్య కీలక ఒప్పందం

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందాలు - టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుడుగు - ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం - మంత్రి నారా లోకేశ్ వెల్లడి

**అమరావతి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడం



తోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.

## రేషన్ అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో
# వెనక్కి తగ్గొద్దు

- పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష



**అమరావతి:** పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తా..

## చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం - కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి

**అమరావతి:**చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తానని కేంద్రమంత్రి తెలిపారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. ఢిల్లీలో గృహప్రవేశం సందర్భంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మీడియా ప్రతినిధులకు గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. దీంతో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిదని.. దీనిని 2027 నాటికి పూర్తిచేస్తామని ఢిల్లీలో కేంద్రమంత్రి తెలిపారు. కాగా జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభంకాబోతోంది. దీన్ని 2026 మార్చి కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 70వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా ఉండబోతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయి. అయితే రివర్స్ టెంటర్ కారణంగా పదిహేడు నెలల పాటు నిలిచిపోయాయి. జగన్ పాలనలో ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగని పరిస్థితి. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 71.93శాతం 2014-2019 మధ్య టీడీపీ హయాంలో పూర్తి అయితే.. ఆ తరువాత ప్రభుత్వ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని



పార్లమెంటులో గణాం కాలను అందజేశారు. 2024-25లో రూ.12, 500 కోట్లు నిధులపై కేంద్రం దృష్టిసారించింది. ఈ నిధులతో డయాఫ్రంవాల్‌తో పాటు పలు కీలకమైన పనులను పూర్తి చేయనున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా పూర్తి అవుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనేది కేంద్రం మాట. పాత డయాఫ్రం వాల్ నష్టపోవడంతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.1200 కోట్లు అవసరం అవుతాయని కేంద్రం అంచనా వేసింది. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం రూ.31,500 కోట్లు అవసరం అవుతాయని సర్కార్ నిర్ణయించింది. దాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. వరదల సమయంలో నీటి లీకేజ్ ప్రధాన సమస్యగా ఉండటంతో దీనికి నూతన సాంకేతికతను ఉపయోగించనున్నారు. 2019- 24 మధ్య వైసీపీ హయాంలో ప్రాజెక్ట్ నిధులు సరైన విధంగా వినియోగించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 7.2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాకుండా 28.5 లక్షల మందికి తాగు నీరు అందుతుంది. 960 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రయారిటీగా భావిస్తోంది.

# గన్నవరం విమానాశ్రయంలో విద్యార్థి అరెస్టు



**విజయవాడ:** గన్నవరం విమానాశ్రయంలో తుపాకీ కలకలం రేపింది. భద్రతా సిబ్బంది తనిఖీల్లో ఓ యువకుడి వద్ద ఓ తుపాకీతో పాటు రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఓ ప్రైవేటు యూనివర్సిటీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్టుగా గుర్తించారు. గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్తున్న సదరు విద్యార్థిని భద్రతా సిబ్బంది అనుమానించి తనిఖీ చేశారు. అతని వద్ద బుల్లెట్లు, తుపాకీ లభించడంతో వెంటనే అతడిని గన్నవరం పోలీసులకు అప్పజెప్పారు. దీంతో అతడు ఎవరు, తుపాకీని తనతో తీసుకువెళ్లాల్సిన అవసరం ఏంటనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# హరీష్‌రావు అరెస్టును నిరసిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయింపు





**మణుగూరు, డిసెంబర్ 5( నినాదం న్యూస్):** బిఆర్ఎఫ్ పార్టీ అగ్రనేత మాజీ మంత్రి హరీష్ రావుని పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మణుగూరులో బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. హరీష్‌రావుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వ దుందుడుకు చర్యగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి కెసిఆర్ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్‌రెడ్డి టార్గెట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. లేనిపోని ఆరోపణలతో హరీష్‌రావుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన 6 గ్యారంటీల్ని అమలు చేయలేక బొక్క బోర్ల పడ్డ ప్రభుత్వాన్ని రాజ్యాంగబద్ధంగా ప్రతిపక్ష నేతలు విమర్శించడం నేరం ఎలా అవుతుందని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి.. ప్రతిపక్ష నేతలపై ప్రభుత్వం భౌతిక దాడులకు దిగుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధం అవుతుందని వారు ఆరోపించారు. అధికారం చేతిలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేస్తూ వేధింపులు గురిచేస్తున్నారన్నారు. ప్రజలు చేత ఎన్నుకోబడిన నేతలు రాజ్య అధికారాన్ని చేతుల్లో పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కేసీఆర్ కుటుంబ సభ్యులు లేకపోతే ఈ తెలంగాణ వచ్చి ఉండేది కాదని, ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలను ఎగగొట్టి ప్రజలను మోసపూ రితంగా వంచించి ప్రతిపక్ష పార్టీలపై భౌతిక దాడులు చేస్తూ భయాందోళన పరిస్థితులు సృష్టిస్తున్నారన్నారు.

అధికారం అనేది శాశ్వతం కాదని ఇది ప్రజలు ఇచ్చిన అధికారమని ఈఅధికారం కొంత కాలమే ఉంటుందని ఆ తర్వాత చేసిన పాపాలు మోయాల్సి వస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రైతులకు రైతుబంధు రైతు భరోసా వృద్ధాప్య పెన్ష న్లు పెంచలేక మింగలేక కక్కలేక చస్తున్నారని, ప్రతిపక్షపార్టీలను నోరుమూయించి రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ఈ పాపం పరిహారం చెల్లించుకోక తప్పదని ఆగ్రహించారు. రుణమాఫీ చేయక వ్యవసాయ పెట్టుబడి సహాయం అందక రైతులు అన్నమోరా మచంద్ర అంటూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, వ్యక్తిగత బేషజాలకు కక్షలకు పరాకాష్టగా మారిన ప్రభుత్వం టిఆర్ ఎస్ ప్రభు త్వాన్ని ఇబ్బందులు పాలుచేయాలని కంకణం కట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరెస్టులకు భయపడేది లేదని రాజ్యాంగం బద్ధంగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆ పార్టీ హెచ్చరించింది. మణుగూరులో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడంతో మణుగూరులో ఉద్రిక్తత పరిస్థితి నెలకొని ఉంది.

## వ్యాపారస్తులకు మార్కెట్ లైసెన్సులు కలిగి ఉండాలి



**ఆళ్లపల్లి, డిసెంబర్ 5 నినాదం న్యూస్):** ఆళ్లపల్లి మండలంలో వ్యాపార వర్గాల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు కార్యదర్శి నరేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... వ్యాపార వర్గాలు జీరో వ్యాపారాలను చేయకూడదని మార్కెట్ లైసెన్స్ కలిగి ఉండాలని, రైతుకు మద్దతు ధర అందించాలని సరైన తూకాలలో నియమాలను పాటించాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఎవరైనా ఆదేశాలను ఉల్లంఘించిన మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపార వర్గాలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, తాళ్లపల్లి రామ్మూర్తి, జెడ్పిటిసి హనుమంతరావు, కొమరం వెంకన్న, బసవయ్య, బూరుగడ్డ రాములు, హనుమాన్ వెంకటేశ్వరరావు, అనుమోల వెంకటేశ్వరావు, నువ్వుల నరసింహారావు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో హెల్త్ క్యాంప్




**ఆళ్లపల్లి,డిసెంబర్ 5 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని అనంతోగు కేజీబీవీ పాఠశాలలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో సికిల్ సెల్ స్క్రీనింగ్, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. తదనంతరం విద్యార్థులకు మందులు అందజేసి హెల్త్ ఎడ్యుకేషన్ పర్సనల్ హైజిన్ గూర్చి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఏఎన్ఎం సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డు ధాన్యంను కొనుగోలు చేయాలి



**కారేపల్లి, డిసెంబర్ 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వం దొడ్డు రకంధాన్యం ను సైతం బోనస్ చెల్లించి కోనుగోలు చేయాలని కారేపల్లిసోసైటీ సీపీఐ(ఎం) డైరక్టర్ కొత్తూరి రామారావు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 5 కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం అన్ని కేంద్రాలలో కేవలం సన్న రకం వడ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. కారేపల్లి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తికొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. కారేపల్లి మండలం ఇల్లందు మార్కెట్ కమిటి పరిధిలో ఉందని కాని కారేపల్లి మండలానికి కమిటీ స్థానం లేకపోవటం విచారకరమన్నారు. రైతుల పంట పైకం బ్యాంకు ఖాతాలలో జమ అవుతుంటే వాటిని బ్యాంకర్లు అప్పుల క్రింద జమ చేస్తున్నారని విమర్శించారు. కల్లాలలోని వడ్లు తడవకుండా ప్రభుత్వం టార్ఫలిన్‌లను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ శబరిమల అయ్యప్ప మహానగర సంకీర్తన

### అయ్యప్పనామస్మరణలతో మారుమోగిన గ్రామాలు





**కారేపల్లి, డిసెంబర్5 నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో బుధవారం శ్రీ అయ్యప్పస్వాముల మహా నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బొడ్రాస్ కుంట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు బానోత్ హరిదాసు గురుస్వామి (పీఠం గురుస్వామి) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాముల మహానగర సంకీర్తన కార్యక్రమము అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక భావంతో భక్తి శ్రద్ధలతో ఆంజనేయ, అయ్యప్ప స్వాములు, అశేష జనవాహిని భక్తులతో శోభయమానంగా మహానగర సంకీర్తన కార్యక్రమం జరిగినది. ఈ యొక్క మహా సంకీర్తన కార్యక్రమానికి గ్రామస్థులు, మహిళలు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప, ఆంజనేయ స్వాముల ఘన స్వాగతం పలుకుతూ,శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నందుకు మా జన్మ ధన్యమైందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. ఆ తరువాత అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వాముల, ఆశేశ భక్త జనం స్వామి వారి తీర్థ ప్రసాదాలు(సద్ది) స్వీకరించారు. ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప. ఈ యొక్క ఆధ్యాత్మిక కార్యక్రమంలో భూక్యా కిషన్ (సిటీ కేబుల్ నెట్వర్క్), గురుస్వామి గూగులోత్ జిత్త నాయక్ (హతిరాం), గుగులోత్ కుణ్య గురుస్వామి, గుగులోత్ కుమార్ గురు స్వామి నారాయణ గురు స్వామి, గుగులోత్ నగేష్ గురుస్వామి, గుగులోత్ దళ్ సింగ్ గురుస్వామి, హంలోత్ రవితేజ గురు స్వామి, సపవట్ రవికుమార్ గురుస్వామి, భూక్యా బాలు గురుస్వామి ధరావత్ రమేష్ గురుస్వామి (సెంట్రింగ్), కన్యాస్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గదా స్వాములు పేరు స్వాములు, హనుమాన్ స్వాములు, జనవాహిని మధ్య మహానగర సంకీర్తన ఘనంగా జరిగింది.

## గ్యారెంటీల పేరుతోనే రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పై విమర్శలు**



**వైరా, డిసెంబర్ 5 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు . గురువారం వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల నుంచి వైరా మండలం పాలడుగు వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో నిరసన చేపట్టామన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫ్లమైందని ఆయన విమర్శించారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ నాయకులు వరకు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలుగాక మునుపే రైతు సంబరాల పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు ప్రజలు కు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు.రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, నాయకులకు కే.నాగేశ్వరరావు యం. వెంకటకృష్ణ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్దీపన పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ఆళ్లపల్లి డిసెంబర్ 5 నినాదం న్యూస్):** మండల పరిధిలోని మైలారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు ఆధ్వర్యంలో ఉద్దీపన పాఠ్యపుస్తకాలను కోపరేట్ చైర్మన్ రామయ్య చేతుల మీదుగా ఐటీడీఏ భద్రాచలం వారు అందజేసిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ ఉద్దీపన పుస్తకాలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కనీస అభ్యాసన స్థాయి,పెరుగుతుందని పేర్కొన్నారు, తదనంతరం ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు మాట్లాడుతూ... ఐటిడిఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు మరియు ఏపీఎస్ పాఠశాలలకు ఈ ఉద్దీపన పాఠ్యపుస్తకాలను అందించినటువంటి ఐటిడిపిఓకి ధన్యవాదాలు తెలుపుతూ గిరిజన గ్రామాల్లో చాలా వెనకబడిన పిల్లలకు ఒక మంచి కార్యక్రమాన్ని తెచ్చినందుకు గిరిజన పాఠశాలలో చదువుతున్న ఎంతమంది విద్యార్థులకు ఈ పుస్తకాలు ఒక మంచి విద్యాభివృద్ధికితోడ్పడనిస్తాయని పేర్కొన్నారు అలాగే ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలు ఆంగ్లం, గణితంలో మంచి పట్టు సాధిస్తారు ప్రాథమిక విద్య అనేది విద్యార్థి ఎదుగుదల పతాన్ని నిర్మించే ఆధారం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ముఖ్యంగా గణితం, ఆంగ్లం నాణ్యమైన విద్య అందించడం ద్వారా విద్యార్థులు చక్కటి అభివృద్ధి చెందుతారు అని పేర్కొన్నారు. పిల్లలకు పుస్తకాలు అందించిన ఐటిడిఏ ఏపిఓ,డిడి మేడంకు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ రాజా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- రూ.20లక్షల విలువైన బంగారం స్వాధీనం
- సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుల గుర్తింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాత్రి సమయాల్లో ఇంటి కన్నపు నేరాలు, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన నిందితుల అరెస్ట్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ.20లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు, బైక్‌లు, ఎల్ఈడీ టీవీ, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మంచిర్యాలకు చెందిన తాటికొండ స్వామిచరణ్, ఆసిఫాబాద్ జిల్లా తిర్యానికి చెందిన కురాసేనగ ఈశ్వర్, మంచిర్యాలకు చెందిన పనేం రాజేశ్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో గత రెండు మాసాల క్రితం దొంగతనం జరుగగా బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో మూడు టీములుగా ఏర్పడి విచారణ కొనసాగించగా, గంగారం ఎక్స్ రోడ్ వద్ద గల సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు ఆయన వివరించారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ సమీపంలోని రాజురా గ్రామం, ఘనపురం మండలం చెల్పూర్, కొయ్యూర్ గ్రామం, హన్మకొండ సుబేదారి, మంథనిలోని గుంజమడుగు, పసరా, కాటారం, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగ తనాలకు పాల్పడి, బంగారు, వెండి ఆభరణాలను, మోటర్ సైకిల్లను రాత్రి పూట దొంగిలించేవారని, దొంగిలించిన వస్తువులను అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని ఆయన వివరించారు. కాటారం మండలం శంకరంపల్లిలో దొంగతనం చేసిన సొత్తును, చోరీ చేసిన రెండు బైక్ లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పసరాలో దొంగిలించిన సొత్తు, బైక్ లు అమ్మడానికి వెళ్తుండగా కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్, సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు పట్టుబడ్డారని వారిని విచారించగా ఇంతకు ముందు చేసిన దొంగతనాలను వెల్లడించారని తెలిపారు. మహారాష్ట్ర రాజురలో హోండా షైన్ బైక్, ఘనపురం చెల్పూర్ లో యమహా ఆర్ఎక్స్-100 బైక్ , కొయ్యూర్ గ్రామంలో హీరో గ్లామర్ బైక్, హన్మకొండలో అదాలత్ డీ మార్ట్ ఎదురుగా ఒక షాప్ ముందు పార్క్ చేసిన కొత్త స్ప్లెండర్ బైక్, మంథనిలో గుంజపడుగు గ్రామంలో ఇంటి ముందు ఉన్న పల్సర్ బైక్ ను, కాటారం మండలం శంకరంపల్లిలో దొంగిలించిన ఎల్ఈడీ టీవీ ని ఒకదాని వెనుక ఒకటిని దొంగలించి మంచిర్యాలలోని నిందితుడైన స్వామి చరణ్ ఇంటి వద్ద దాచి పెట్టగా, కాటార%శీ% పోలీసులు బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. ముగ్గురు నిందితులపై గతంలో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కేసు చేధనలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సిఐ నాగార్జున రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సై కాటారం ఎస్ఐ అభినవ్, అడివి ముత్తారం ఎస్సై మహేందర్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శీను, లక్ష్మిరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటి కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి, రాజయ్య ఐటీ కారు వేణు, హోంగార్డు రాజయ్యను జిల్లా ఎస్పి అభినందించి, నగదు పారితోషికం అందించారు. ఈ సమావేశంలో స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### ఆళ్లపల్లి మండలంలో

## అస్తవ్యస్తంగా విద్య వ్యవస్థ





**ఆళ్లపల్లి డిసెంబర్ 5 (నినాదం న్యూస్):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు వారి సొంత అవసరాల నిమిత్తం సెలవు పెట్టగా ఇంకో టీచర్ బీఈడీ ఓడీలో ఉండగా ఆ పాఠశాల విద్యార్థులకు విద్య బోధనా అందించేందుకు డిప్యూటేషన్ ఉపాధ్యాయుడిని పంపించాల్సి ఉండగా ఆళ్లపల్లి మండలంలో విద్య వ్యవస్థ అస్తవ్యస్థంగా కొనసాగుతుంది. మండల పరిధి లోని రాయలంక జిపిఎస్ పాఠశాల ఉపాధ్యా యురాలు 4 రోజులు పాఠశాలకు సెలవు పెట్టగా తదుపరి ఉపాధ్యా యులు డిప్యూటేషన్ పై పంపించాల్సి ఉండగా కాంప్లెక్స్ హెచ్ఎం విద్యాశాఖ అధికారులు పంపించకపోవడంతో రెండు రోజుల నుంచి విద్యార్థులు పాఠశాలకు వచ్చి గాలిగా తిరుగుతూ ఆటపాటలాడుతూ మధ్యాహ్నం వరకు కాలాన్ని గడిపి పాఠశాలకు తలుపులు వేసి ఇంటికి వెళ్ళిపోతున్న పరిస్థితి కనబడుతుంది. విద్య వ్యవస్థ అస్తవ్యవస్థంగా కొనసాగుతున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు రోజుల తర్వాత పాఠశాలకు గురువారం డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుడు పంపివ్వగా ఆ ఉపాధ్యాయుడు కూడా సమయ పాలనకు మంగళం పాడుతూ 10 గంటలకు హాజరయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.

**విద్యార్థులే వచ్చి తలుపులు తీసి.. : తాటి భద్రయ్య, శంకర్, నారాయణ.. (విద్యార్థుల తల్లిదండ్రులు)**

మా పాఠశాల ఉపాధ్యాయురాలు నాలుగు రోజులు సెలవు పెట్టగా ఇంకో ఉపాధ్యాయుడు బిఈడి ఓడిలో ఉన్నారని కాంప్లెక్స్ హెచ్ఎం గానీ, విద్యాశాఖ ఎంఈఓ డిప్యూటేషన్ ఉపాధ్యాయులను పంపించాల్సి ఉండగా మా పాఠశాలకు రెండు రోజుల నుంచి ఉపాధ్యాయుడు రాకపోవడంతో పాఠశాలకు విద్యార్థులే వచ్చి తలుపులు తీసి ఆటపాటలాడుతూ గాలిగా తిరుగుతు కాలాన్ని గడుపుతూ ఇంటికి వస్తున్నారని తెలిపారు.ఈ విషయమై కాంప్లెక్స్ హెచ్ఎం,ఎంఈఓ శాంతారావు వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్



**ఆళ్లపల్లి, డిసెంబర్ 5 నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచడంతో పాటు పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మర్కోడ్ కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్ అన్నారు. మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ పరిధిలో ఎంపీపీఎస్ సంధిబంధం పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు విద్యార్థులకు వడ్డించే బియ్యం, స్టాక్ గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా,లేదా అనే అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల నైపుణ్య పునాదిని చూసి సంతోషంవ్యక్తం చేసారు పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో.... ఆలోచనలకు పదును పెట్టేవిధంగా తరగతి గదులలో అలంకరణ చేసిన చార్టులను చూసి.ఆనందవ్యక్తం చేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజ్య, ఉపాధ్యాయులు రవి పాల్గొన్నారు.

## కారేపల్లి ఆశా వర్కర్ల ధర్నా

- ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**కారేపల్లి, డిసెంబర్ 5 నినాదం న్యూస్:** ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కారేపల్లి ఆసుపత్రి ఎదుట ఆశా వర్కర్లు అందోళన చేశారు. ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అందోళనకు ఉద్దేశించి సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ అశాలు గతంలో అందోళనతో ప్రభుత్వం ఆశాలకు రూ.50 లక్ష భీమా కల్పిస్తామని, మట్టి ఖర్తులు రూ.50వేలు, పదవీవిరమణ అనంతర బెనిఫిట్స్ ఇస్తామని హామి ఇచ్చి నెలలు గడుస్తున్న అమలు జరపటం లేదన్నారు. ఆశాల న్యాయమైన సమస్యల పరిష్కారంకు అందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల వైద్యాదికారి డాక్టర్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అశా వర్కర్స్‌యూనియన్ అధ్యక్షకార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, నాయకురాళ్లు ఎం. కుమారి, ఆదెర్ల దేవకరుణ, సరస్వతి, పద్మ, చందమ్మ, మంగ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీస్



**కారేపల్లి, డిసెంబర్ 5 నినాదం న్యూస్ :** కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ ఈనెల 10న సమ్మెలోకి దిగనున్నారు. సమస్యలపై సమ్మెలోకి వెళ్తున్నట్లు కారేపల్లి కేజీబీవీ ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం సమ్మె నోటీసును ఎంఈవో జయరాజుకు అందజేశారు. ఈసందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేక ఉద్యోగ, ఉపాధ్యాయులు మానసికంగా కృంగిపోతున్నారన్నారు. ప్రభుత్వ స్పందించకుంటే 10 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు శ్రీలత, రమ, స్వాతి, కవిత, విజయ, తిరుపతమ్మ, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు

**కారేపల్లి, డిసెంబర్ 5 నినాదం న్యూస్:** కారేపల్లి పెద్ద చెరువు వద్ద చేపల వ్యాపారులు పేకాట అడుతుండగా పోలీసు దాడులు చేసి వారిపై గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కామేపల్లి మండలం పండితాపురంకు చెందిన దారావత్ బావుసింగ్, గుంజి వెంకన్న, తమ్మిశెట్టి రాములు చేపల బేరం చేస్తుంటారు. కారేపల్లి పెద్దచెరువు కు చేపల కోసం వచ్చిన ముగ్గురు చేపల పట్టటం అలస్యం అవుతుండటంతో చెరువు వద్ద పేకాట అడుతున్నారు.పోలీసులకు సమాచార తెలవటంతో అక్కడి వెళ్ళి పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.13200 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## మానసిక దృఢత్వం కోసం బాలికలు కృషి చేయాలి

### -సిడిపిఓ సక్కుభాయి

**చింతపల్లి, డిసెంబర్ 5 ( నినాదం న్యూస్) :**

విద్యార్థి దశ నుంచే బాలికలు మానసిక దృఢత్వం కోసం కృషి చేయాలని సి డి పి ఓ. సక్కు భాయి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రస్తుత సామాజిక పరిస్థితులపై గురు వారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దౌర్జన్యాలు, వివక్ష లపై చర్య తీసుకునే దిశలో 181 హెల్ప్ లైన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థి చిన్న చిన్న విషయాలకు కృంగిపోరాదని, మానసికంగా దృఢంగా ఉండడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. మానసిక దృఢత్వంతో ఎంతటి సమస్యనైనా మహిళ సునాయసంగా ఎదుర్కోగలదని ఆమె తెలిపారు. బాలికలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే విద్య పట్ల దృష్టి సారించగలరని ఆమె అన్నారు. ప్రధానంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను సమగ్రంగా వివరించారు. నాణ్యత గల పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా మానసికంగా శారీరకంగా విద్యార్థులు ఎదుగ గలరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ. వాసవి, సూపర్వైజర్లు పార్వతి, అంజమ్మ,యశోద, సఖి సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి, డిసెంబర్ 5(నినాదం న్యూస్):**
మండలంలోని గొడుకొండ్ల జె.పి పంక్షన్ హాల్ లో గురువారం జరిగిన చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన బూడిద కొమురమ్మ ,సుందరయ్య ల కూమార్తె శీరీష , కార్తీక్ యాదవ్ ల వివాహ వేడుకల్లో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కొండూరు శ్రీనివాస్,బాదేపల్లి నీరంజన్,మాచర్ల శ్రీశైలం,ఉడుతల శీను,ఆకుల శీను, బూడిద శ్రీకాంత్,ఆకుల జగ్గయ్య, బూడిద శ్రీశైలం,వడ్డేపల్లి వెంకటయ్య,ఆకుతోట నర్సింహ్మా, తదితరులున్నారు.

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

### -ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి

### -హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి బీసీ విద్యార్థి సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి

### -పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**కోదాడ(మునగాల), డిసెంబర్ 5 (నినాదం న్యూస్):**

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బుధవారం మునగాల లొ విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజుబకాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్షిప్లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు డబ్బులు చెల్లించి తీసుకోవాలని అంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్కు పక్క భవనాలు కట్టించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టినందున, ముఖ్యమంత్రి రేవం తన్న విద్యార్థుల కష్టాలు తెలిసిన నాయకునిగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమ్మె నోటీసు అందజేత

**చింతపల్లి, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :**

మండల సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న మండల స్థాయి సిబ్బంది తమ సమస్యల సాధన కోసం గురువారం ఎంఈఓ అంజయ్యకు అందజేశారు. సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించి ఆదు కోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మండల పిఆర్టియు, యుటిఎఫ్, టిపియూఎస్, సంఘాల నాయకులు వాసుదేవ రెడ్డి, నారాయణ, వేణుగోపాల చారి, లకు తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్సీ సిబ్బంది , కె జి బి వి సిబ్బంది, సీఆర్పీలు, పిటిఐలు, ఐఇఆర్పిలు , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఎన్నికల్లో విజయం సాధించిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

**చౌటుప్పల్,డిసెంబరు 5(నినాదంన్యూస్):**

జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి భారీ మెజార్టీతో గెలుపొందారు. గతంలో శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ గా పనిచేసిన మౌనిక గౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ పడి ఘన విజయం సాధించారు. ఈసందర్భంగా మౌనిక గౌడ్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రోడ్లు భవనాలు ,సినీ ఆటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది, చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని దానికి నిదర్శనం మీరు ఇచ్చిన ఈ గెలుపు అని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు తెలిపారు.

# పకడ్బందీగా చేస్తున్నా ఆగని దందా...!

- కార్డుదారుల నుంచి కొని కమీషన్‌కు అమ్మకాలు
- బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న బియ్యం
- దుకాణదారులపై నిఘా కరువు




**కోదాడ, డిసెంబర్ 4(నినాదం న్యూస్):**
రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లు, దళారుల ఇష్టారాజ్యమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండగా, అక్రమార్కుల దందాతో వ్యవస్థ నీరుగారిపోతోంది. కరోనా కాలం నుంచి రేషన్ బియ్యం పేదలకు ఉచితంగా పంపిణీ అవుతోంది. రేషన్ కార్డుదారుల నుంచి దళారులు కిలోకి రూ. 10 నుంచి రూ. 12 కొనుగోలు చేసి రూ.4 నుంచి రూ. 5 కమీషన్కు బియ్యం వ్యాపారులు, మిల్లర్లకు అమ్ముకుని దందా సాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో కొందరు డీలర్లు తమ షాపుల వద్ద ఈ పాస్ విధానం బయోమెట్రిక్తో కార్డుదారులు వేలిముద్రలు వేయగానే వారి వద్ద నుంచి నగదుకు బియ్యాన్ని కొనుగోలు చేసి వ్యాపారులకు కమీషన్ చూసుకొని అమ్ముకుంటున్నారని తెలుస్తోంది. రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు టన్నుల కొద్ది తరలిస్తున్నారు. పోలీసుల దాడుల్లో ప్రతి నెలా ఏదో ఒకచోట అక్రమ రేషన్ బియ్యం పట్టుబడుతుండడం గమనార్హం. ఓవైపు దళారులు, మరోవైపు డీలర్లు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుండగా పౌరసరఫరాల శాఖ అధికారులు మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా....**
నల్లగొండలో 4,68,691 కార్డులు ఉండగా 14,17,803 యూనిట్లు 7082.8 మెట్రిక్ టన్నుల బియ్యం, యాదాద్రి జిల్లాలో 2,19,430 కార్డులు 6,78,547 యూనిట్లు 14,833.49 మెట్రిక్ టన్నులు బియ్యం,సూర్యాపేట జిల్లాలో 3,25,831 కార్డులు ఉండగా 9,49,856 యూనిట్లు 9919.94 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయిస్తున్నారు. ఇందులో చాలామంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లడం లేదు. బియ్యం దొడ్డుగా ఉండడం ప్రధాన కారణంగా తెలుస్తుంది. దీంతో అక్రమార్కులకు ఆస్కారం ఏర్పడుతుంది బియ్యం రేషన్ దుకాణాల నుంచి రైస్ మిల్లులకు వ్యాపారులకు చేరుతున్నాయి వ్యాపారులు రైస్ మిల్లులో పాలిషింగ్ చేసి సన్నబియ్యం పేరిట విక్రయించడం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడం జరుగుతుంది. ఈ విధానం పలుకుబడి రాజకీయ అండదనులు ఉన్న రేషన్ డీలర్లకు కాసులు కురిపిస్తుంది....

**దుకాణాలపై నిఘా కరువు...**
గతంలో లబ్ధిదారులు బియ్యం తీసుకోగానే వారి ఇళ్ల వద్దకు డీలర్ల ప్రతినిధులు వెళ్లి కిలో సుమారు పది రూపాయల వరకు కొనుగోలు చేసేవారు ఇప్పుడు పందా మారింది. రేషన్ దుకాణాల్లోనే లబ్ధిదారులతో వేలిముద్రలు తీసుకొని నగదు చెల్లిస్తున్నారు బియ్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు అక్రమ వ్యాపారాలకు తరలిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బియ్యం తీసుకెళ్లని వారి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి నెల 28 నుంచి బియ్యం కోట స్పాట్లో నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా అవుతాయి. దుకాణానికి బియ్యం చేరిన రోజునుంచే నిఘా పెట్టాల్సిన పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**బియ్యం బదులు నగదు.. కేంద్రం నిర్ణయం?**
కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యానికి బదులుగా నగదు పంపిణీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. లబ్ధిదారులకు అందే సగానికిపైగా బియ్యం అక్రమంగా తరలిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తాము భరిస్తున్న సబ్సిడీ ఆర్థిక భారాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

## సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చౌటుప్పల్ డిసెంబర్ 5 ( నినాదం న్యూస్):**

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. గతంలోనూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జనాలకు పేదలకు దగ్గరవుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్, కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకని యువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మెడిటేషన్‌తో వృద్ధాప్య సమస్యలను అధిగమించవచ్చు

**కోదాడ,డిసెంబర్ 5(నినాదం న్యూస్):**

మెడిటేషన్ తో వృద్ధాప్య సమస్యలను అధిగమించవచ్చని ప్రముఖ రాజయోగి బీకే మంజునాథ్ అన్నారు.ఓల్డ్ ఏజ్ అనేది గోల్డ్ ఏజ్ అనే శిక్షణ కార్యక్రమంలో భాగంగా కోదాడ బ్రహ్మకుమారిస్ ఆధ్యాత్మిక శిక్షణా సంస్థ నందు గురువారం ఆయన విచ్చేసి ప్రసంగించారు.వయోవృద్ధులు ,తమ చివరి దశ వృద్ధాప్యంలో శారీరక ఆరోగ్యం , కుటుంబం సంబంధాల గురించి నెగిటివ్గా ఆలోచిస్తూ ఉంటారు. ఇలాంటి ఆలోచనలు ద్వారా అది శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది, ఇంకా సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది, కుటుంబ వాతావరణం పై ఎలాంటి ప్రభావం చూపుతుంది, అని తెలియజేస్తూ జీవితం యొక్క అర్థాన్ని వివరిస్తూ ఎలా జీవించాలో ఆయన సందేశంలో వివరించారు. ఆధ్యాత్మిక విలువలు యొక్క ప్రాముఖ్యత ఎంత ఉంది, అని వివరిస్తూ వాటిని జీవితంలోకి తీసుకురావడం ద్వారా మన ఈ చివరి జీవితాన్ని ఎంత , సంతోషంగా ఆనందంగా జీవించడంతో ఎలాంటి అదృష్టం తయారవుతుంది అనే విషయాలపై క్లుప్తంగా వివరించారు., మెడిటేషన్ తో వృద్ధాప్య సమస్యలను అధిగమించవచ్చు అన్నారు. ఆత్మ జ్ఞానం తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాలపై అవగాహన

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**

ప్రపంచ నేల ( మృత్తికా ) దినోత్సవం సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లో మండల వ్యవసాయ అధికారి సమక్షంలో రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మట్టి నమూనాలు పొలం నుంచి ఎలా సేకరించాలి, ఆ నమూనా ను ఎలా తయారు చేయాలి అని రైతులకు వివరించారు.మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల మోతాదు సిఫారసు చేయొచ్చు అని వివరించారు.అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పెందూర్ ప్రేమలత, వ్యవసాయ విస్తరణ అధికారులు సీహెచ్. అంజన్న, జి. ఘన్ శ్యామ్, జి. కవిత, ఎస్. కల్పన, ఆదిత్య వర్ధన్, సిద్దార్థ, రష్మిత, రైతులు పాల్గొన్నారు.

## మేకల మందపై అటవీ జంతువుల దాడి




### -పదిహేను మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**
మండలంలోని రణవెల్లి గ్రామ శివారులో గల ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో మేకల మందపై అటవీ జంతువులు దాడి చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. మేకల కాపరులు, బాధితులు దండిగే బాపు, బీంకరి శంకర్, రాగుండి శంకర్ తెలిపిన వివరాల ప్రకారం వారంతా మేకల మందుకు, కొంచెం దూరంలో చలి మంట వేసుకొని ఉన్నారు. రాత్రివేళ ఒక్క సారిగా అటవీ జంతువులు మేకల మంద పై దాడి చేయడంతో మేకలు పెద్ద ఎత్తున అరుపులు చేస్తూ, బయటకు పరుగులు తీశాయి. గత పది రోజులుగా కగజ్ నగర్ అటవీ శాఖ పరిధిలో పులి దాడి చేసి ఒకరిని చంపి, మరొకరిపై దాడి చేసిందని, ఇలా వార్తలు వస్తుండడంతో మేకల మందపై పులి దాడి చేస్తుందని భయంతో ప్రాణహిత నదిలోకి పారిపోయి, చెట్ల పొదల్లో దాక్కున్నామని వారు తెలిపారు. కొంత సమయం తర్వాత వెళ్లి చూసేసరికి మేకలు గొర్రెలు మృతి చెంది చల్లాచెదురుగా పడి ఉన్నాయని మేకల కాపర్లు తెలిపారు. ఈ ఘటనలో 8 గొర్రెలు, 7 మేకలు మృతి చెందాయని మరో నాలుగు తీవ్రంగా గాయపడ్డాయని కాపర్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.విషయం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది డిప్యూటీ రేంజర్ హైమావతి, ఎఫ్ బి ఓలు ప్రభాకర్, రూపా దేవి కలిసి అక్కడి చేరకొని మృతి చెందిన మేకలను పరిశీలించారు. చుట్టు పక్కల ఉన్న జంతువుల పాదముద్రలను కొలతలు తీసుకున్నారు. కానీ పెద్దపులి, చిరుతపులి ఆనవాలు కనిపించలేదని అటవీ సిబ్బంది తెలిపారు. ఒకవేళ అటవీ కుక్కలే దాడి చేసి ఉంటాయని అటవీ సిబ్బంది తెలిపారు.కౌటాల సీఐ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నప్రసాద వితరణ



**చింతపల్లి, డిసెంబర్ 5(నినాదం న్యూస్):**
మండల కేంద్రంలో ఉన్న అయ్య ప్ప, శివ, ఆంజనేయ స్వాముల మాలధారణ చేసిన స్వాములం దరికి స్థానిక ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజలందరూ అయ్య ప్ప, శివ, ఆంజనేయ దేవుళ్ళ అనుగ్రహం, ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండాలని, సుఖ సంతోషాలతో వుండాలని క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

## మద్యం దుకాణాల్లో చోరీ



**చింతపల్లి ,డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలో ఉన్న దుర్గ వైన్స్, శ్రీ సాయి వైన్స్ మద్యం విక్రయ దుకాణాలలో గుర్తుతెలియని దొంగలు పైకప్పు ద్వారా ప్రవేశించి నగదుతో పాటు మద్యం బాటిళ్లను దొంగిలించినట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. దొంగిలించిన మద్యం విలువ మొత్తం 75 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. సిఐ నవీన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దుర్గా వైన్స్ క్యాషియర్ గడిగ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## హరీష్‌రావుపై అక్రమకేసు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలి

### -బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ

**చౌటుప్పల్,డిసెంబరు 5(నినాదం న్యూస్):**

మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్టును తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఖండించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ కేసును ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్దిపేటలో తాడు బొంగరం లేని నాయకుడు తన ఫోన్ టాప్ చేశారని హరీష్ రావుపై మీద ఫిర్యాదు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కేసు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఫోన్ టాపరింగు ఏ శాఖ పరిధిలో ఉంటుంది, ఎవరు చేస్తారు, దానికి సంబంధించి ఏ మాత్రం అవగాహన లేకుండా అజ్ఞానంతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక పనికిరాని ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతూ కాలం వెళ్లదీస్తుందన్నారు. హరీష్‌రావును వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల యూత్ సెక్రటరీగా ఎన్నికైన తేజావత్ అఖిల్

**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 05(నినాదం న్యూస్):**

డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ సెక్రెటరీగా తేజావత్ అఖిల్ నాయక్ ఎన్నిక య్యారు..అనంతరం వారు మాట్లాడుతూ మరిపెడ మండల యువతి యువకులందరూ నాపై నమ్మకంతో సపోర్ట్ చేసి ఓట్లు వేసినందుకుగాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను డోర్నకల్ నియోజ కవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పనులను చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు...నమ్మకంగా ఓటేసి గెలిపించిన యువతి యువకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించిన చిత్తశుద్ధితో పని చేసి ప్రభుత్వానికి రుణపడి ఉంటాను అన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ పరిధిలో శ్రీ నిజానంద మిట్టపల్లి సత్యనారాయణ రాజయోగేంద్రుల వారి 15వ వార్షిక ఆరాధన మహోత్సవ వేడుకలకు బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ నేతలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎన్నికైన నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నల్ల అరుణ్ కుమార్ గౌడ్, 125 డివిజన్ గాజులరామరం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షేక్ సల్మాన్ లను కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేంద్ర గౌడ్, బిల్లా వెంకట్, వేణు చింటూ, కార్తీక్ , అవినాష్ మాథ్యూస్ , భాను, మహేష్, జ్ఞానేశ్వర్, అభిలాష్ బంటి, చింటూ, షేక్ అహ్మద్, సయ్యద్ అక్బర్,లాల్ మహ్మద్, షేక్ మోహిన్, చాంద్ పాషా,అహ్మద్,ఇస్మాయిల్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# దశరథ్ నాయక్‌కు ఘన సన్మానం



**మహేశ్వరం, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు బాలకృష్ణ శంకర్ నరసింహ పాండు కృష్ణయ్య గణేష్ రాజు బీమన్ శ్రీను సాయి ఇలాగౌడ్ రమేష్ లక్ష్మయ్య గోపాల్ జైపాల్ జంగయ్య యాదయ్య చందు శ్రీకాంత్ అంజి జగన్ కుమార్ రాజు బస్సీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**అల్వాల్, డిసెంబర్5 (నినాదం న్యూస్):** 400 వందల సంవత్సరముల పురాతన దేవాలయం దక్షిణ తిరుపతిగా పిలవబడే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని అల్వాల్లో బ్రహ్మోత్సవాల ను జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేశామని డిసెంబర్6 నుండి 15 డిసెంబర్ వరకు జరుగుతున్నాయని సమస్త భక్తులకు తెలియజేయడం అవుతుందని, వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం తెలియజేశారు. తేదీ డిసెంబర్ 10 వ తేదీన దశమి మంగళవారం రోజున శ్రీ స్వామి వారి తిరు కళ్యాణోత్సవం 10 గంటల 30 నిమిషాలకు జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ,ప్రతినిత్యం పూజ నైవేద్య ,సేవా కార్యక్రమాలను పొందుతూ ,ఆయురారోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని భక్తులు దర్శించి తరించ గలరని తెలియజేశారు.

# మండల అధ్యక్షుడిగా బోసు రవి



**మహేశ్వరం, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** కడ్తల్ మండల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా బోసు రవి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నెల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కల్వకుర్తి తాలూకాలో అత్యధిక మెజారిటీతో కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించడం జరిగింది. విజయం సాధించిన బోస్ రవి ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించి సన్మానించడం జరిగింది. యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ సమస్య గాని తన దృష్టికి వచ్చిన తక్షణమే పరిష్కరించి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్ నిరసిస్తూ ధర్నా

- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి అరెస్టులను నిరసిస్తూ కరీంనగర్లో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. వెంటనే బేషరత్ గా విడుదల చేయాలని గంగుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వెంకట్,లెక్కల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

- మేయర్ నీలా గోపాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి టమాటో రెస్టారెంట్ బాంకెట్ హాల్లో గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ బౌరంపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ మోడల్ యునైటెడ్ నేషన్స్ (జిస్మన్ 2024 చాప్టర్ 1) కార్యక్రమానికి మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మేయర్ గా మాట్లాడుతూ ప్రపంచ సమస్యలపై విద్యార్థులకు లోతైన అవగాహన విద్యార్థి దశ నుండే కల్పించడం అభినందనీయమన్నారు. హై స్కూల్ దశ నుండి నాయకత్వ నైపుణ్యాలు, పరిశోధన, రచన, పబ్లిక్ స్పీకింగ్, నైపుణ్యాలు కల్పించడం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం కల్పించడం వంటి అంశాలు మోడల్ యునైటెడ్ నేషన్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఎం యు ఎన్ ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయిల వరకు విద్యార్థులకు అందుబాటులో ఉందని, ప్రతి వయస్సు వర్గానికి అనుగుణంగా సమావేశాలు నిర్వహించబడతాయని,అలాంటి కార్యక్రమం గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించడం సంతోషకరమని మేయర్ తెలిపారు. ఛైర్మెన్ శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ గాయత్రి బొర్లగడ్డ, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు భవిషత్ లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

- ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగరవేసిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్నగర్ "ఏ" లో చింతల్ డివిజన్ వివేకానంద నగర్ లో ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయా ప్రాంతాలలో జెండా విష్కరణ చేశారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి బస్తి వాసులతో మాట్లాడుతు గడిచిన మొదటి సం. లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉన్నదని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న రైతుభరోసా, గృహజ్యోతి పథకం, 500 రూ గ్యాస్ సిలిండర్ వంటివి పేదప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. చింతల్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సంబరాల్లో భాగంగా స్థానిక పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, గంగుల అంజలి యాదవ్, సతీష్ బాబు, అహ్మద్, మహేష్, శ్రీనివాస్ గుప్తా, అబ్బు బక్కర్, లక్ష్మి, సావిత్రి, గఫ్ఫార్, కాజా, రహీమ్, శ్రీలత, అనిల్ రెడ్డి, ఖలీమ్, మొయిన్ ఖాన్, అహ్మద్, షేక్ సల్మాన్, రెహమాన్, అహ్మద్, అజయ్, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు పండరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేమ్స్, శ్రీనివాస్ రెడ్డి , శ్రీనాథ్, బాల్ రెడ్డి, మధు , ప్రేమ్ , నాగరాజు ,పృద్వి, మహిళ నాయకురాలు లలిత, లక్ష్మీ , నాగమణి, కమల తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో అండగా నిలిచే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కష్టకాలంలో ఉండే ప్రతి వ్యక్తికి కుత్బుల్లాపురం ఎమ్మెల్యే కేపీ వివేకానందు అండగా నిలుస్తున్నారని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 125- గాజుల రామారం డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ కు చెందిన మహ్మద్ గౌసుద్దీన్ తండ్రి మహ్మద్ శంశోద్దీన్ కు ఒక లక్ష రూపాయలు, (రూ. 1,00,000/-), 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ చెందిన జి. అశోక్ కేరాఫ్ జి. విజయ్ కుమార్ కు 1లక్షా 15 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి పత్రాలను నేతలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పైన సూచించిన నిరుపేదలకు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవల పొందుటకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని అందుకు ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తారని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్బూద్ అలీ, మల్లేష్, ఇర్ఫాన్, శౌకత్ అలీ, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- శంకర్‌పల్లిలో బీజేపీ బైక్ ర్యాలీ



**చేవెళ్ల,డిసెంబర్ 05 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సంవత్సర పాలన వైఫల్యాలపై నిరసనగా శంకర్పల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రజా సమస్యలపై తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాములు గౌడ్, చేవెళ్ల యువ నాయకుడు వైభవరెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రజాపాలన పేరిట విజయోత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 66 మోసాలతో ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను చవిచూస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసిదన్నారు. మూసీ నది ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రభుత్వ విధానాలకే తాము వ్యతిరేకమన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహించారు. హామీల అమలుపై భాజపా కచ్చితంగా ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండమీది వెంకటేష్, వాసుదేవ్ కన్నా, కిషన్ నాయక్, నర్సింలు, భయానంద్, బాబు నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా మహిళలకు సాధికారత






**మహేశ్వరం, డిసెంబర్ 5 ( నినాదం న్యూస్) :** స్వావలంబన దిశగా ఒక అడుగు చైతన్య మహిళా మండలి, దాని సి ఎస్ ఆర్ చొరవ కింద ఒరాకిల్ మద్దతుతో, ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో చేపట్టిన కుట్టు మిషన్ ద్వారా జీవితాలను మార్చడం కొనసాగిస్తోంది. ఈ చొరవ నాలుగు నెలల సమగ్ర కుట్టు శిక్షణను అందిస్తుంది, ఇది కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు మరియు కుట్టు మిషన్ల పంపిణీలో ముగుస్తుంది, స్థిరమైన జీవనోపాధికి మార్గాన్ని సృష్టిస్తుంది. ఆగస్టు 3న చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో 181 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ విశేషమైన కృషిని పురస్కరించుకుని మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మరో 140 మంది మహిళలు ఈరోజు సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లు అందుకున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలతో మహిళలను సన్నద్ధం చేయడంలో ఈ కార్యక్రమాలు కీలకంగా ఉన్నాయి. మునుపు ఎటువంటి ఆదాయం లేని అనేక మంది లబ్ధిదారులు ఇప్పుడు రోజుకు రూ. 500 మరియు రూ. 1,000 మధ్య సంపాదిస్తున్నారు-ఈ రూపాంతరం క్రమం తప్పకుండా పర్యవేక్షించబడుతుంది మరియు డాక్యుమెంట్ చేయబడుతుంది.

2001లో ప్రారంభమైనప్పటి నుండి, చైతన్య మహిళా మండలి విద్య, అవగాహన పెంపొందించడం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక కార్యక్రమాలు మరియు పిల్లలు, బాలికలు మరియు మహిళలకు పునరుద్ధరణ సేవల ద్వారా మహిళా సాధికారత కోసం అంకితం చేయబడింది. మహమ్మారి సమయంలో, సంస్థ అవసరమైన సామాగ్రి మరియు భోజనాన్ని కూడా అందించింది, సంపూర్ణ సమాజ మద్దతుకు దాని నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జయ సింగ్ థామస్ మాట్లాడుతూ, మహిళా సాధికారత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, "ఒక మహిళ సాధికారత అంటే ఒక కుటుంబం, ఒక సమాజం మరియు చివరికి ఒక దేశానికి సాధికారత కల్పించడం." మహిళలు శాశ్వత స్వావలంబనను సాధించేలా చేసేందుకు ఆర్థిక అక్షరాస్యతతో వృత్తి శిక్షణను కలపడంపై కుట్టు మిషన్ దృష్టిని ఆమె హైలైట్ చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో, 550 మంది మహిళలు ఉచిత కుట్టు మిషన్ల ద్వారా ప్రయోజనం పొందారు, స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంపొందించారు. శిక్షణా కార్యక్రమానికి మించి వారి విజయాన్ని నిర్ధారిస్తూ, సంస్థ లబ్ధిదారులకు ప్రయోగాత్మక మద్దతును అందిస్తూనే ఉంది. మహిళా నాయకులు మరియు ఇతర ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారి దృఢ నిశ్చయం మరియు దృఢ సంకల్పాన్ని జరుపుకున్నారు. చైతన్య మహిళా మండలి ఈ పరివర్తన ప్రయాణంలో చేరడానికి స్వీయ-స్థిరతను స్వీకరించడానికి వెనుకబడిన నేపథ్యాల నుండి మరింత మంది మహిళలను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మన్నెశోభ సేవలు మరపురానివి

- గ్రంథాలయ ఛైర్మన్ విజయ్ కుమార్



**కొడంగల్ నినాదం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జాపూర్ లో సబార్డినేటర్ గా విధులు నిర్వహించిన మన్నెశోభ పదవీవిరమణ పొందారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పదవీవిరమణ సన్మాన కార్యక్రమానికి హాజరైన నారాయణ పేట జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ, విధినిర్వాహణలో మన్నెశోభ అంకిత భావంతో పనిచేశారని గుర్తు చేశారు. ఉద్యోగ రీత్యా ఎంతటివారైనా విరమణ సహజమే అన్నారు. ఈకార్యక్రమంలోఈకార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్, అనంతప్ప, వెంకటరాంరెడ్డి, ఉపాధ్యాయులు అరుణ, వీరేందర్ గౌడ్, సిద్ధరాములు, తాలుకా బిసి సంఘం అధ్యక్షుడు మన్నెబస్వరాజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం



**అల్వాల్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ కు టెంపుల్ అధికారి స్వామి, సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి, అందజేశారు

# ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సురేష్



**అల్వాల్, డిసెంబర్5 (నినాదం న్యూస్) :** పినాకిని యూత్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారాల ప్రధానోత్సవం శ్రీ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి లో ఘనంగా నిర్వహించారు. మచ్చ బొల్లారం లోని సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ గత 24 సంవత్సరముల నుండి చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందజేశారు. నర్ల సురేష్ మాట్లాడుతూ సేవా మార్గం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని మనం సంపాదించిన ధనంలో కొంతైనా సేవా కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ వేణుగోపాల చారి మాజీ కేంద్ర మంత్రివర్యులు మధుసూదన్ రావు, రిటైర్డ్ జడ్జ్ డాక్టర్ రాధా కుసుమ,మురళి మోహన్ రాజు, చంద్రశేఖర్, వివిధ సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి

- కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**అల్వాల్, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నానని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో సిఫిల్ కాలనీ లో 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ, కిషోర్,సిఫీల్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కృష్ణ,ఓం రాజ్,సోమయ్య, శేషగిరిరావు,చంద్రకళ,చంద్రకాంత్, పెడిరాజు, సుష్మిత,కిరణ్కుమార్,సంధ్యా,వనమాల,వీణ,వెంకటేశ్వర్లు,మాధవి,నాగేశ్వర్ రావు, తదిరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా

- 317 జీఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులకై కృషి
- కనీస వేతన చట్టం అమలకు కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఓటరు అవగాహన సదస్సులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పట్టభద్రులతో సమావేశమే ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతు, పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.

317 జి .ఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,

ట్రస్మా మైనారిటీ పాఠశాలలకు సంబంధించిన కరస్పాండెంట్స్ వచ్చి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహా గౌడ్, ట్రస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ రమణ రావు, నిజామాబాద్ జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ నిత్యానందం, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ జి అరుణ్, ట్రస్మానిజామాబాద్ అర్బన్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రస్మా నిజామాబాద్ అర్బన్ ట్రెజరీ నాగరాజ్, ట్రస్మా నిజామాబాద్ అర్బన్ వైస్ ప్రెసిడెంట్ నారా గౌడ్, మాకులూరు మండల ట్రస్మా జనరల్ సెక్రటరీ నర్సాగౌడ్, మాకులూరు మండల ట్రస్మా ట్రెజరీ పృధ్వి, నరసింహా రావు, మురళి కృష్ణ, క్రాంతి, శ్రీనివాస్, కేఏ జోసఫ్, కవిత, ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

- ప్రజాస్వామ్యంలో అరెస్టులు సరికాదు
- మీడియా సమావేశంలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు





**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాదులోతన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్లు గందెరాధిక -శ్రీనివాస్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం హుజరాబాద్, జమ్మికుంట లోని తమ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇయ్యడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికేవదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి అపరాజ ముత్యం రాజు మక్కపల్లి కుమారస్వామి బిఆర్ఎస్వి నాయకులు విడపు అనురాగ్ శివసాయి గాలి సాయి అనుదీప్ విజయ్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కౌశిక్ రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా సీఎం చిత్రపటం దహనం



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు అన్యాయంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అంటూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేసిన జమ్మికుంట బీఆర్ఎస్ నేతలు. గురువారం జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నిప్పంటించి దహనం చేశారు. కౌశిక్ రెడ్డి అరెస్టు హేయమైన చర్య అంటూ సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అనే నినాదాలు చేస్తూ స్థానిక కౌన్సిలర్లు గాజుల భాస్కర్ పాతకాల రమేష్ భోగం వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ నాయకులు పొనగంటి(కాంట్రాక్టర్) మల్లయ్య దళిత బంధు సాధన సమితి సభ్యులు మంద రాజేష్ తదితరులు ఉన్నారు. దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సమయంలో పోలీసులు రావడంతో నేతలు వెళ్లిపోవడం కనిపించింది.

### యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన
## కార్యదర్శిగా పర్లపల్లి నాగరాజు



**జమ్మికుంట, డిసెంబర్5 (నినాదం న్యూస్) :** నువ్వా నేనా అన్నట్టుగా హెూరాహెూరీగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతోమంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువతకు కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్యూఐ నాయకులకు కార్యకర్తలకు వివిధ కుల సంఘాల పెద్దలకు విద్యార్థి సంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నికతో తనకు ఉన్న బాధ్యత మరింత పెరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో యువతకు పెద్దపీట వేస్తుందని యువతి యువకుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## దళిత బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం

- యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా రాచపల్లి సాగర్
- నా గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు
- ప్రణవ్ బాబు ఆశీస్సులతోనే ఈ విజయం



**జమ్మికుంట, డిసెంబర్5 (నినాదం న్యూస్) :** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడిగా మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి సాగర్ గెలుపొందారు. దళిత సామాజిక వర్గానికి చెందిన రాచపల్లి సాగర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ తన కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ పోలింగ్ లో మండల ఉపాధ్యక్షుడిగా గెలుపొంది తన సత్తాను చాటారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, ఆన్లైన్ ఓటింగ్‌లో పాల్గొని తనకు ఓటు వేసి గెలిపించిన యువతి యువకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నా గెలుపుకు సహకరించిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ బాబు తో పాటు నా శ్రేయోభిలాషులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సాగర్ తెలిపారు. ప్రణవ్ బాబు సూచన మేరకు పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తానని పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటు పడతానని సాగర్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తానని నన్ను నమ్మి నాకు ఓట్లు వేసిన యువతకు అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ప్రొహిబిషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి



**కరీంనగర్, డిసెంబర్5 (నినాదం న్యూస్) :** పోలీస్ శాఖలోని పలు విభాగాల్లో ఆరు నెలల పాటు శిక్షణ పొందేందుకు కరీంనగర్ కమీషనరేట్ కు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబిను కేటాయించారు. శిక్షణలో భాగంగా గురువారం నాడు ప్రొబేషనరీ ఐపీఎస్ శ్రీమతి యాదవ్ వసుంధర ఫౌరెబి మహిళా పోలీస్ స్టేషన్ ను షీ టీం కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషన్ లోని పలు విభాగాల పని తీరును తెలుసుకున్నారు. కేసుల నమోదు, కౌన్సిలింగ్, పలు రికార్డులను పరిశీలించారు. షీ టీం ల విధులు, వాటి పని తీరు, మహిళల భద్రత , ఆడవారిని వేదించే ఆకతాయిలను పట్టుకోవడం , హాట్ స్పాట్ ల గుర్తింపు, మహిళల, విద్యార్థినుల భద్రతకు షీ టీం లు నిర్వహించే అవగాహనా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. గురువారం నాడు స్థానిక సెయింట్ జాన్ పాఠశాలలో షీ టీం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. కరీంనగర్ లోని స్థానికంగా గల షీ టీం ల హాట్ స్పాట్ లను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీసు స్టేషన్ షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఏఎస్సై విజయమణి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి ఘన స్వాగతం



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ నేలల దినోత్సవం ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన కోదండ రెడ్డిని స్థానిక హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద ఘన స్వాగతం పలికి న టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య నాయకులు చిన్నింటి నాగేంద్ర పాతకాల అనిల్ అశోక్ తదితరులు ఉన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు కోదండ రెడ్డి మొట్టమొదటిసారి వ్యవసాయ కమిషన్ చైర్మన్ గా జమ్మికుంట రావడం సంతోషంగా ఉందని రైతు కష్టం విలువ తెలిసిన వ్యక్తి కోదండ రెడ్డి అని వారు కొనియాడారు. వారిని సన్మానించు కోవడం సంతోషంగా ఉందని నాయకులు పత్తి కృష్ణారెడ్డి దేశిని కోటి సాయిని రవి తెలిపారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

- డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు గురువారం జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత,కుట్టులేని (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ల అనంతరం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరంగా చెప్పారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం కుమార్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అల్ఫోర్స్‌లో శ్రీ శతచండీ మహాయాగం



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్) :** అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తద్వారా శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి రుత్వికులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 6నుండి రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా మరియు శోభాయమానంగా నిర్వహింపబడే శ్రీ శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని తెలుపుతూ, 06-12-2024 నుండి 08-12-2024 వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడునని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వంజీ మహారాజ్ విచ్చేస్తున్నారని చెప్పారు. ప్రతిరోజు అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేయబడునని చెప్పారు. ఇట్టి భగవత్ కార్యక్రమమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగాలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరుకు కృషి

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- 9 లోపు ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలి
- పట్టభద్రుల అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్) :** ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి మినిమం బేసిక్ సాలరీ కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం లి924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు. ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్‌లి చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు. అని పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా థామస్



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణానికి చెందిన సొల్లు తామస్ 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీగా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా పదవులను నిర్వర్తించారు, గత రెండు నెలల క్రితం జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజున ప్రకటించిన ఫలితాలలో తామస్ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తన విజయానికి సహకరించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ,కార్యకర్తలకు థామస్ కృతజ్ఞతలు తెలిపారు.

## కోదండ రెడ్డిని కలిసిన వీణవంక మండల అధ్యక్షుడు



**జమ్మికుంట, డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి ని జమ్మికుంటలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని మీరు కూడా రైతు సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. అనంతరం వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ రైతుల సమస్యలు వివరించడం జరిగింది. వీణవంక మండలంలొ రైతు రుణమాఫీ, బోనస్ లతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని వారికి తెలిపారు. రాబోవు రోజులలో రైతులకు మరిన్ని సబ్సిడీలు ఇప్పించడంలో చొరవ చూపుతానని వారు అన్నారు ఈ కార్యక్రమంలొ టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణ రెడ్డి, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,రాజి రెడ్డి, రవి తదితరులు పాలుగోన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలి

- యువజన కాంగ్రెస్ నేతల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలని పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా అట్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోంద్ర సురేష్ మానకొండూర్ , కర్ర మణికంఠ తిమ్మాపూర్ , రాపోలు నవీన్ గన్నేరువరం , కర్రావుల సందీప్ బెజ్జంకి, ఎర్రోజు సంతోష్ ఇల్లంతకుంట లు గురువారం మర్యాదపూర్వ కంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసినప్పుడు ఆయన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రజావిజయోత్సవాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెక్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, గోగూరి నర్సింహారెడ్డి,బండారి రమేశ్,పోలు రమేశ్,పోలు రాము, ఇర్ఫాన్, ఆశిష్ పాషా, మాతంగి అనిల్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల కాంగ్రెస్ సవతి ప్రేమ

- విద్యార్థి నాయకులు అమ్మ వెంకటేష్ యాదవ్



**జమ్మికుంట,డిసెంబర్ 5 (నినాదం న్యూస్) :** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని దానికి నిదర్శనం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కవస్తున్న ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రియంబర్స్మెంట్ ని విడుదల చేయకపోవడమే నిదర్శనమని చెప్పుకొచ్చారు.. దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్య అందాలని ప్రతి పేద విద్యార్థి ఉన్నతమైనటువంటి విద్యను అందుకోవాలని గొప్ప సంకల్పంతో ఆలోచన చేసి రియంబర్స్మెంట్ స్కీంని ఏర్పాటు చేశారు కానీ ఈరోజు అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల అట్లా నిరంకుశ మైనటువంటి శైలిని చూపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నాం, ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న పూర్తి రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని ఒకవేళ విడుదల చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణను చేపడతామని హెచ్చరించడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో శివ, రాజు, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## అధిక కొలెస్ట్రాల్‌లను సహజంగా తగ్గించే ఆయుర్వేద మూలికలు



కొలెస్ట్రాల్ సమస్య ప్రస్తుతం చాలా మందిని వేధిస్తున్న సమస్య. ఆధునిక జీవనశైలి, అనారోగ్య కరమైన ఆహారం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతున్నాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువ అయ్యేకొద్ది హృద్రోగాలు, రక్తనాళ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. అయితే, కొలెస్ట్రాల్ నియంత్రణకు పాశ్చాత్య ఔషధాలను మాత్రమే కాదు, ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్న ప్రకృతి మూలికలను కూడా ఉపయోగించవచ్చు. ఇవి సహజంగా శరీరానికి హానికరం కాకుండా ఉపయోగ పడతాయి. కొలెస్ట్రాల్ సమస్యను నివారించడానికి ,తగ్గించడానికి ఆయుర్వేదం అనేక మూలికలను సూచిస్తారు. ఈ మూలికలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో మాత్రమే కాకుండా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. 1. అర్జున: అర్జున శక్తివంతమైన ఆయుర్వేద మూలిక. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ మూలిక రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అరట పొడి ను నీటిలో కలిపి త్రాగడం లేదా అరటతో చేసిన చూర్ణాన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ఉపయోగకరం. "కోడిగుడ్డుతో పాటు వీటిని అస్సలు తినొద్దు.. తిన్నారో..? " 2. గుగ్గిలం గుగ్గిలం పూజలో దూపం వేయడానికి ఎక్కువగా వాడుతూ ఉంటాం. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. గుగ్గులు ( గుగ్గిలం) అనేది ప్రాచీన ఆయుర్వేద ఔషధం, ఇది చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో అద్భుతంగా పని చేస్తుంది. ఇందులో గుగ్గులస్టెరాన్ అనే రసాయనాలు ఉండి రక్త నాళాలలో కొవ్వు పేరుకుపోవడం తగ్గిస్తాయి. గుగ్గులతో చేసిన క్యాప్సుల్స్ లేదా చూర్ణం తీసుకోవచ్చు. 3. మెంతులు మెంతులలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి, ఉదయం త్రాగడం లేదా మెంతి పొడి తీసుకోవడం మంచి పరిష్కారం. 4. తులసి తులసి ఆకులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండెకు మంచి ఆరోగ్యం కలిగిస్తాయి. తులసి ఆకులను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం లేదా తులసి టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. "నిద్రలేవగానే ఈ పనులు చేస్తే రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!" హరితకీ ( కరక్కాయ ) శరీరంలోని టాక్సిన్లను తొలగించి, కొలెస్ట్రాల్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది.

## ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారా?



ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం అనేది చాలామందికి ఇష్టమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యం పరంగా చూస్తే ఇది చాలా ప్రమాదకరమైన అలవాటు. దీని వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఈ అలవాటును మార్చుకోవడానికి ప్రయత్నించాలి. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అవసరం. అందుకే, ఆరోగ్యకరమైన నిద్ర అలవాట్లను పాటించడం చాలా ముఖ్యం. ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల వచ్చే సమస్యలు: ఊపిరితిత్తుల సమస్యలు: ముఖంపై దుప్పటి కప్పుకున్నప్పుడు శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందదు. దీని వల్ల ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దుప్పటిలోని కార్బన్ డయాక్సైడ్ శరీరంలోకి వెళ్లి, ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాకశం ఉంది. "తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?" చర్మ సమస్యలు: దుప్పటిలోని మురికి, చెమట చర్మానికి హాని కలిగిస్తాయి. దీని వల్ల ముఖంపై మొటిమలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాగే, చర్మం రంగు మారడం, ముడతలు పడడం వంటి సమస్యలు కూడా వచ్చే అవకాదం ఉంది. గుండె సమస్యలు: శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల గుండెపై భారం పెరుగుతుంది. దీని వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. మెదడుకు హాని: దీర్ఘకాలంగా ముఖంపై దుప్పటి కప్పుకుని నిద్రపోవడం వల్ల మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందకపోవడం వల్ల మెదడుకు హాని కలిగే ప్రమాదం ఉంది. ముఖం మీద ముడతలు రాకుండా యవ్వనంగా కనబడాలంటే ఏం చెయ్యాలి?" జుట్టు రాలడం: దుప్పటి వల్ల జుట్టు మూలాలు దెబ్బతింటాయి. దీని వల్ల జుట్టు రాలడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖంపై దుప్పటి కప్పుకోకుండా ఎలా నిద్రించాలి? చలికాలంలో చలి వల్ల ముఖంపై దుప్పటి కప్పుకోవడం సహజం. కానీ, రుమాలు లేదా లైట్ వెయిట్ బ్లాంకెట్‌తో ముఖం కప్పుకోవచ్చు. క్రమం తప్పకుండా గదిని గాలి వెళ్లేలా చూడాలి. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. వెచ్చని దుస్తులు ధరించడం వల్ల చలిని తట్టుకునే శక్తిని పెంచుతుంది. చలికాలంలో దుప్పటి కప్పుకోవడం అలవాటు చేసుకున్నవారు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె జబ్బులు ఉన్నవారు ముఖంపై దుప్పటి కప్పుకోవడం మరింత ప్రమాదకరం. నిద్రించే ముందు గదిని వెలుగులతో నింపి, ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి సమయంలో తేలికపాటి భోజనం చేయడం మంచిది. నిద్రించే ముందు మొబైల్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించకూడదు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మంచిది.

అవని

## చలికాలం అని వేడినీటి స్నానం చేస్తున్నారా?



చలికాలంలో చలిగా ఉంటుందని దాదాపుగా అందరూ వేడినీటి స్నానం చేస్తుంటారు. అయితే వేడినీటి స్నానం చేయడం మంచిదేకానీ దీనివల్ల లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయి. ఆయుర్వేద వైద్యులు చెబుతున్నదాని ప్రకారం ఏ కాలమైనా చన్నీళ్ల స్నానం ఎంత ఎక్కువసేపు చేస్తే అంత మంచిది. అయితే చలికాలంలో చలిని భరించలేనివారు వేడినీటితో చేస్తారు. దీనివల్ల కలిగే లాభాలు, నష్టాలను తెలుసుకుందాం.

**వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే లాభాలు**

శరీరం వేడెక్కుతుంది: చలికాలంలో శరీరం వేడెక్కడానికి ఇది సహాయపడుతుంది. కండరాల నొప్పులు తగ్గడం: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. మనశ్శాంతి: వేడినీటి స్నానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర మెరుగుపడుతుంది: వేడి నీరు నిద్రను ప్రేరేపిస్తుంది.

**వేడినీటి స్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు:** చర్మం పొడిబారడం: వేడి నీరు చర్మంలోని నూనెను తీసేసి పొడిగా చేస్తుంది. దీనివల్ల దురద, చికాకు, పగుళ్లు ఏర్పడతాయి. చర్మం ఎర్రబడటం: అధిక ఉష్ణోగ్రత చర్మాన్ని ఎర్రబడేలా చేస్తుంది. చర్మం దురద: చర్మం పొడిబారడం వల్ల దురద రావచ్చు. చర్మం చికాకు: కొంతమందికి వేడి నీటివల్ల అలర్జీ వస్తుంది. జుట్టు పాడవుతుంది: వేడి నీరు జుట్టును పొడిగా చేసి, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కండరాల నొప్పులు: వేడి నీరు కండరాలను సడలిస్తుంది. అధికంగా వేడి నీటిని ఉపయోగించడం వల్ల కండరాలు బిగుతుగా మారి నొప్పులు వస్తాయి. గుండెకు సంబంధించిన సమస్యలు: వేడి నీటి స్నానం వల్ల గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. గోరువెచ్చని నీరు వాడాలి గోరువెచ్చని నీరు: చాలా వేడి నీరు కాకుండా, గోరువెచ్చని నీరు స్నానానికి ఉపయోగించడం మంచిది. మాయిశ్చరైజర్: స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. అధిక సమయం వేడినీటిలో ఉండొద్దు. అయితే చర్మ సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

## బీరకాయలతో ఆరోగ్యానికి బోలెడు లాభాలు!



చాలామంది బీరకాయలను అంత ఇష్టంగా తినరు. కానీ బీరకాయలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. బీరకాయలలో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. బీరకాయలలో కొవ్వు తక్కువగా ఉంటుంది. నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండి పోషకాలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల బీరకాయ ఆరోగ్యానికి చాలా మంచి చేస్తుంది. బీరకాయలలో ఫుల్ పోషకాలు బీరకాయలలో విటమిన్ ఏ, విటమిన్ సి, మెగ్నీషియం, విటమిన్ బీ 6, పొటాషియం, సోడియం, ఐరన్, జింక్, కాపర్, థయామిన్ వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇక బీరకాయ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. "రొయ్యల ఇగురులో ఇది కలపండి... మొత్తం ఊడ్చేస్తారు!" బీరకాయలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు బీరకాయలో ఉండే పోషకాలు మన శరీరంలోని వ్యర్థాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. బీరకాయ లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బీరకాయలో ఉండే పుష్కలమైన విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాల కారణంగా ఇవి మన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడానికి దోహదం చేస్తాయి. బీరకాయలో ఉండే పీచు పదార్థాల వల్ల మన జీర్ణ వ్యవస్థ బాగుపడుతుంది. బీరకాయలతో ఈ సమస్యలకు చెక్ ఇక బీరకాయలో ఉండే ఐరన్, ఐరన్ లోపం ఉన్నవారిలో వచ్చే రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. నొప్పి, అలసట వంటి లక్షణాలను లేకుండా చేస్తుంది. బీరకాయలలో డైటరీ ఫైబర్ మెండుగా ఉండటం వల్ల మలబద్ధకంతో బాధపడే వారికి ఆ సమస్యను బీరకాయ తగ్గిస్తుంది. బీరకాయలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండడం వల్ల మన గుండె పనితీరును ఇది మెరుగుపరుస్తుంది. %ాశీషవతీవస దీం% ఒబేసిటీతో పాటు డయాబెటిస్ కు బీరకాయతో చెక్ బీరకాయలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ తో పోరాడి మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బీరకాయలో ఉండే విటమిన్ బి 5 మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. బీరకాయ బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. బీరకాయల్లో ఉండే పోషకాల కారణంగా డయాబెటిస్ కూడా కంట్రోల్ లో ఉంటుంది. రక్తంలో మాత్రమే కాదు మూత్రంలో కూడా చక్కెర నిల్వల శాతాన్ని తగ్గించేందుకు బీరకాయ దోహదం చేస్తుంది. "భోజనం తర్వాత సోంపు గింజలు నమిలి తింటున్నారా?" బీరకాయలతో ఆరోగ్యం మెండు బీరకాయలలో ఉండే విటమిన్ ఏ మన కళ్ళకు ఆరోగ్యాన్ని ఇస్తుంది. బీరకాయ అల్సర్లతో బాధపడే వారికి శరీరంలోని వేడిని తగ్గించే కూలింగ్ ఏజెంట్ గా పనిచేస్తుంది. మూత్ర విసర్జన సమయంలో వచ్చే మంటను కూడా బీరకాయ తగ్గిస్తుంది.

# మార్కెట్

## కెనరా బ్యాంకులో కొత్త వడ్డీ రేట్లు.. అధిక రాబడి..




కెనరా బ్యాంక్ కొద్ది రోజుల క్రితమే కీలక ప్రకటన చేసింది. రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించినట్లు తెలిపింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 1, 2024 నుంచే అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సవరణ తర్వాత జనరల్ కస్టమర్లకు వివిధ టెన్యూర్లపై 4 శాతం నుంచి 7.40 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. ఇక సీనియర్ సిటిజన్లకు అయితే 4 శాతం నుంచి గరిష్ఠంగా 7.90 శాతం వడ్డీ అందిస్తున్నాని పేర్కొంది.స్థిరమైన రాబడి కోసం చూసే వారు ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకోవచ్చు. అయితే, తమ ఆర్థిక అవసరాలను బట్టి, ఏ బ్యాంకు మంచి వడ్డీ రేట్లు అందిస్తుందో అందులో డిపాజిట్ చేయడం ద్వారా ఎక్కువ రాబడి పొందవచ్చు. అందుకో ఇప్పుడు మనం కెనరా బ్యాంకులో కొత్త వడ్డీ రేట్లతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకుల్లో ఉన్న వడ్డీ రేట్లను పోల్చి చూద్దాం. ఏ బ్యాంకులో ఎక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.కెనరా బ్యాంకులో ప్రస్తుతం గరిష్ఠ వడ్డీ రేట్లు మూడేళ్ల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉండే టెన్యూర్లపై కల్పిస్తోంది. జనరల్ కస్టమర్లకు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.14 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. అదే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో అయితే.. గరిష్ఠ వడ్డీ రేట్లు 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు టర్మ్ డిపాజిట్లపై కల్పిస్తోంది. జనరల్ కస్టమర్లకు 7 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఇక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విషయానికి వస్తే 2 సంవత్సరాల 11 నెలల నుంచి 35 నెలల కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపై గరిష్ఠం వడ్డీ రేట్లు ఇస్తోంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.85 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.ఇక ఐసీఐసీఐ బ్యాంకులో చూసుకుంటే 15 నెలల నుంచి 18 నెలల ఎఫ్‌డీ టెన్యూర్ డిపాజిట్లపై సీనియర్లకు గరిష్ఠంగా 7.80 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 300 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 7.55 శాతం వడ్డీ అందిస్తోంది. వీటన్నింటితో పోలిస్తే కెనరా బ్యాంకులోనే కాస్త వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

### ఇంటిని తాకట్టు పెట్టి.. రూ.10 లక్షల లోన్ తీసుకుంటే..

## ఈఎంఐ ఎంత కట్టాలి?



ఇల్లు, ఫ్లాట్ వంటి ఆస్తిని తాకట్టు పెట్టుకుని బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు రుణాలు ఇస్తాయి. ఏదైనా అవసరం ఏర్పడి డబ్బులు కావాల్సి వచ్చినప్పుడు ఇలాంటి రుణాలు తీసుకుంటుంటారు. మరి మీరు కూడా మీ ఇంటిని తనఖా పెట్టి లోన్ తీసుకోవాలనుకుంటున్నారా? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లోన్ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? రూ.10 లక్షల లోన్ తీసుకుంటే ఈఎంఐ ఎంత కట్టాలి? అనే వివరాలు ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బ్యాంకులు చాలా రకాల లోన్స్ ఇస్తుంటాయని తెలిసిందే. అందులో ఆస్తిపై రుణం కూడా ఒకటి. అంటే ఇల్లు, ఫ్లాట్, ప్లాట్ తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం. ఇలాంటి రుణాలు సరసమైన వడ్డీ రేట్లు, కనీస డాక్యుమెంట్‌తోనే పొందే అవకాశం ఉంటుంది. ఆస్తులను తనఖా పెట్టి రుణాలు తీసుకోవాలనుకున్నప్పుడు బ్యాంకులు సైతం వేగంగానే రుణాలు మంజూరు చేస్తుంటాయి. వీటిని సెక్యూర్డ్ లోన్స్‌గా చెబుతారు. లోన్ తిరిగి చెల్లించలేనప్పుడు తనఖా పెట్టిన ఆస్తిని వేలం వేసి తమ డబ్బులను బ్యాంకులు రికవరీ చేసుకుంటాయి. దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆస్తిపై రుణాలకు వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి? రూ.10 లక్షల లోన్ తీసుకుంటే నెల నెలా ఈఎంఐ ఎంత కట్టాల్సి వస్తుంది? అనేది ఓసారి తెలుసుకుందాం.

ఇల్లు, ఫ్లాట్ తాకట్టు పెట్టి రుణం కోసం దరఖాస్తు చేసే ముందు కొన్ని విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. మీరు తనఖా పెట్టే ఆస్తి ఎలాంటి వివాదాల్లో ఉండకూడదు. చట్టబద్ధంగా ఉండాలి. ఆస్తికి అన్ని ఆమోదాలు ఉండాలి. ఆస్తి, రుణం తీసుకునే వ్యక్తి పేరుతోనే ఉండాలి. మంచి క్రెడిట్ స్కోర్ కలిగి ఉన్న వారికి లోన్ వేగంగా వస్తుంది. వడ్డీ రేటు సైతం తక్కువగా ఉంటుంది. ఈ రుణాలను 7 సంవత్సరాల నుంచి 20 ఏళ్ల లోపు వరకు తిరిగి చెల్లించే కాలక వ్యవధి ఎంచుకోవచ్చు. క్రెడిట్ స్కోర్, బ్యాంకుతో సత్సంబంధాలు, ఎంచుకునే టెన్యూర్ వంటి వివిధ అంశాలు వడ్డీ రేటును నిర్ణయించడంలో ప్రభావితం చేస్తుంటాయి.

ఇంటిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల లోన్ తీసుకుంటే..

మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మీ ఇంటిని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవాలని భావిస్తున్నారు అనుకుందాం. ప్రస్తుతం ఎస్‌బీఐలో ప్రాపర్టీ రుణాల వడ్డీ రేట్లు 10.60 శాతం నుంచి 11.30 శాతం వరకు ఉన్నాయి. అంటే మంచి క్రెడిట్ స్కోర్ కలిగి ఉండి బ్యాంకుతో సత్సంబంధాలు కలిగి ఉన్న వారికి కనిష్ఠ వడ్డీ విధిస్తుంటాయి. మీ ప్రాపర్టీని బట్టి మీరు రూ.7 కోట్ల వరకు లోన్ తీసుకోవచ్చు. రుణ మొత్తంపై 1 శాతం ప్రాసెసింగ్ ఫీజు, సర్వీస్ ట్యాక్స్ ఉంటుంది. ఇది గరిష్ఠంగా రూ.50 వేల వరకు ఉంటుంది. అలాగే లోన్ టూ వాల్యూ రేషియో 65 శాతంగా ఉంది. అంటే మీ ఆస్తిపై 65 శాతం వరకు లోన్ మంజూరు చేస్తారు. లోన్ టెన్యూర్ 7 ఏళ్ల నుంచి 20 ఏళ్ల వరకు ఎంచుకోవచ్చు.


మీరు మీ ఇంటిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల రుణం తీసుకున్నారు అనుకుందాం. అప్పుడు మీకు నెల నెలా ఈఎంఐ ఎంత పడుతుందనేది ఆన్‌లైన్ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. మీరు 15 సంవత్సరాల కాల వ్యవధి ఎంచుకున్నారు అనుకుందాం. మీ క్రెడిట్ స్కోర్ ఎక్కువ ఉండి 10.60 శాతం వడ్డీ నిర్ణయించారు అనుకుందాం. అప్పుడు మీరు నెలకు రూ.11,116 చొప్పున ఈఎంఐ కట్టాలి. 15 ఏళ్లలో మొత్తం వడ్డీ రూ.10 లక్షలు అవుతుంది. అంటే మొత్తం రూ.20 లక్షలు కట్టాలి. లేదు మీరు 10 సంవత్సరాలే టెన్యూర్ ఎంచుకున్నారు అనుకుందాం. అప్పుడు మీకు నెలవారీ ఈఎంఐ రూ.13,550 వరకు పడుతుంది. అప్పుడు మీ వడ్డీ మొత్తం రూ.6.25 లక్షలు అవుతుంది. అంటే మీకు రూ.3.75 లక్షల వరకు ఆదా అవుతుంది. మీకు ఏది అనువైనదో దానిని ఎంచుకుని లోన్ త్వరగా పూర్తి చేసేలా ప్లాన్ చేసుకోవడం మంచిది.

## ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు వాడుతున్నారా? వీటిపై కొత్త రూల్స్..




ఈ రోజుల్లో ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది ఒకటికి మించి క్రెడిట్ కార్డుల్ని వినియోగిస్తున్నారని చెప్పొచ్చు. బ్యాంకులు లేదా ఇతర ఫైనాన్స్ కంపెనీలు కూడా వేగంగా క్రెడిట్ కార్డుల్ని జారీ చేస్తున్నాయి. అయితే.. క్రెడిట్ కార్డుల్లో దేనికవే ప్రత్యేకతల్ని కలిగి ఉంటాయి. ఒక్కో దానిపై ఒక్కో రకమైన బెనిఫిట్స్ ఉంటాయని చెప్పొచ్చు. మన అవసరాల్ని బట్టి ఏ క్రెడిట్ కార్డు నప్పుతుందో తీసుకోవడం ముఖ్యం. ఇక.. క్రెడిట్ కార్డు నియమనిబంధనల్ని బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మధ్యమధ్యలో మారుస్తుంటాయి. దీని గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. లేకపోతే నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ఇప్పుడు ఎస్బీఐ కార్డ్ కూడా.. తమ కొన్ని విభాగాల క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త నిబంధనలు ప్రకటించింది.ముఖ్యంగా కొన్ని ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులతో.. డిజిటల్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్/మర్చంట్ ట్రాన్సాక్షన్స్‌పై రివార్డ్ పాయింట్ల సేకరణను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ఎస్బీఐ కార్డ్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం చూస్తే.. ఇది డిసెంబర్ 1 నుంచి అమలవుతుంది. ఆ క్రెడిట్ కార్డుల లిస్ట్ ఇక్కడ చూద్దాం.ఎస్‌బీఐ కార్డ్ అడ్వాంటేజ్, ఎస్‌బీఐ కార్డ్ పల్స్, సింప్లీక్లిక్ ఎస్‌బీఐ కార్డ్, సింప్లీక్లిక్ అడ్వాంటేజ్ ఎస్‌బీఐ కార్డ్, ఎస్‌బీఐ కార్డ్ ఎస్‌బీఐ కార్డ్ ప్లాటినం అడ్వాంటేజ్, గోల్డ్ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ క్లాసిక్ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ డిఫెన్స్ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ అండ్ మోర్ ఎంప్లాయీ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ అండ్ మోర్ అడ్వాంటేజ్ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ అండ్ మోర్ ఎస్బీఐ కార్డ్, సింప్లీసేవ్ ఎస్బీఐ కార్డ్, సింప్లీసేవ్ అడ్వాంటేజ్ ఎస్బీఐ కార్డ్, సింప్లీసేవ్ ఎంప్లాయీ ఎస్బీఐ కార్డ్, గోల్డ్ అండ్ మోర్ టైటానియం ఎస్బీఐ కార్డ్, సింప్లీసేవ్ ప్రో ఎస్బీఐ కార్డ్, క్రిషక్ ఉన్నతి ఎస్బీఐ కార్డ్ ఇలా ఇంకా చాలానే లిస్ట్ ఉంది.ఇదే సమయంలో డిసెంబర్ 1 నుంచి.. ఎస్బీఐ కార్డ్ ఇతర కొన్ని కీలక మార్పులు కూడా ప్రకటించింది. యుటిలిటీ పేమెంట్స్ బిల్లింగ్ పీరియడ్‌లో రూ. 50 వేలు దాటినట్లయితే ఒక శాతం ఛార్జీ పడుతుందని వెల్లడించింది.

## వరుస లాభాల్లో మార్కెట్లు.. 800 పాయింట్లకుపైగా పెరిగిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. గురువారం వరుసగా ఐదో సెషన్‌లో సూచీలు లాభాల్లో ముగిశాయి. త్వరలో ఆర్‌బీఐ ఎంపీసీ సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. వడ్డీ రేట్లపై కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో మార్కెట్లలో ఉత్సాహం నింపినట్లయ్యింది. దానికి తోడు ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు విదేశీ మదుపరులు కొనుగోళ్లకు దిగడంతో సూచీలు పెరిగాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 82,317.74 పాయింట్ల మార్క్‌ని తాకింది. చివరకు 809.53 పాయింట్లు పెరిగి.. 81,765.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 స్థిరపడింది. దాదాపు 2,050 షేర్లు పెరగ్గా.. 1758 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ అత్యధికంగా లాభపడ్డాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ 2శాతం పెరగ్గా.. రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.

## రూ.79వేల మార్క్ దాటిన బంగారం.. మూడో రోజూ వెండి మెరుపులు



దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారెట్స్) ధర రూ.300 పెరిగి రూ.79 వేల మార్కును దాటేసి రూ.79,150 వద్ద స్థిర పడింది. బుధవారం 78,850 వద్ద ముగిసింది. రిటైలర్లు, జ్యువెల్లరీ ఆభరణాల తయారీ దారుల నుంచి గిరాకీ పెరగడంతో బంగారం ధరలు పుంజుకుంటున్నాయి. మరోవైపు కిలో వెండి ధర మూడో రోజు పెరిగింది. గురువారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ.93,800 పలికింది. బుధవారం కిలో వెండి రూ.92,500 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం ధర రూ.160 తగ్గిపోయి రూ.76,932 వద్ద ముగిసింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో రూ.76,700–77,400 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 తగ్గి రూ.93,105 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 7.20 డాలర్లు వృద్ధి చెంది, 2,669 డాలర్లు పలికింది.

## ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడాలి

### -ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం




**మంథని టౌన్ డిసెంబర్ 05 (నినాదం న్యూస్) :**
పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో తల్లిదండ్రులు తోడ్పడాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. గురువారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు, వారి తల్లి తండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాము ఎంత చదువు చెప్పినా ఇంటివద్ద ఎలా చదువుతున్నారో అనే విషయం తల్లిదండ్రులు తెలుసుకొనే ప్రయత్నం చేయాలన్నారు. ఇంటి వద్ద పిల్లలు సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించితల్లిదండ్రులు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు... రాక్షస పాలన

### -మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు



**మంథని డిసెంబర్ 5 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలా లేదని, రాక్షసా పాలనలా ఉందని, వీరి పాలనలో అన్ని రంగాలు వెనుకబడ్డాయని మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు విమర్శించారు. గురువారం మండలం కేంద్రంలోని స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలు అమలు నోచుకోలేదన్నారు.2 లక్షలు రుణమాఫీ చేస్తామని విస్మరించిందన్నారు రైతుబందు ఇవ్వకుండా మాయ మాటలు చేపుతు సంబరాలు నిర్వయించడం సిగ్గు చేటని ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీష్ రావు పై కేసులు నమోదు సరికాదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే తప్పులు కేసులు పెట్టడం హాస్యాస్పదమన్నారు.

## రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో గాయత్రి విద్యార్థులు ఎంపిక




**పెద్దపల్లి, డిసెంబర్ 05(నినాదం న్యూస్):**
రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలలో గాయత్రి విద్యార్థులు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతా జయంతి సందర్భంగా గీతా ప్రచార సమితి, ఆధ్వర్యంలో గోదావరిఖని లో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్త పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు పాల్గొని తమ అద్భుతమైన గాత్రంతో శ్లోకాలను వీనులవిందు ఆలపించి ఉన్నత వర్గం విభాగం లో 9 వ తరగతి కి చెందిన పూరెళ్ళ హన్విత ప్రథమ బహుమతి, చంద్రకారి లయవర్ధిని కన్సోలేషన్ బహుమతి, మాధ్యమిక విభాగంలో 7 వ తరగతి విద్యార్థి కొమురవెల్లి కార్తీక్ ప్రథమ బహుమతి, శిశు వర్గం విభాగంలో 2 వ తరగతి విద్యార్థిని పెద్దపల్లి క్వీనా హరిణి తృతీయ బహుమతి సాధించి, ఈ నెల 8 వ తేదీన హైదరాబాద్ లోని రామంతాపూర్ లోని అరోరా కాలేజ్ లో జరిగే రాష్ట్ర స్థాయి శ్లోక కంఠస్థ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు విద్యార్థుల వెంట ఉండి వారు శ్లోకాలను తక్కువ సమయంలోనే అద్భుతంగా నేర్చుకొని శృతి తో పాడేలా కృషి చేసిన ఉపాధ్యాయురాళ్ళు కొమ్ము సృజన, శాంత లక్ష్మి, రాజమణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అజయ్ యాదవ్



**సుల్తానాబాద్, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెం దిన ఓర్రె అజయ్ యాదవ్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ను సుల్తానాబాద్ లో కలిసి ఆశీర్వాదం తీ సుకు న్నాడు. రాష్ట్ర ప్రభుత్వం పని తీరు తోపాటు ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటాచేరవేయాల్సిన బాధ్యత యు వతపై ఉందని సూచించారు. ఈ సందర్భంగా అజ య్ కు స్వీట్ తినిపించి సన్మానించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మీనుపాల ప్రకా ష్ రావు, రైస్ మిల్లర్ అసోసి యేషన్ మాజీ మండ ల అధ్యక్షుడు ఆనంద్ రావు, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు చిలుక సతీష్, ఓదెల మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి తోపాటు పలువురు ఉన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**
రామగిరి మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ ఆవరణలో గోదావరిఖని కి చెందిన దంత వైద్యశాల శ్రీకాంత్ డెంటల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,ఈ శిబిరంలో 8వ కాలనీ పరిసర ప్రాంత ప్రజలు వచ్చి దంత పరీక్షలు చేయించుకున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, వైద్య బృందం సునీల్,మోహన్,వెంకటేష్, డాక్టర్ రేణుక, డాక్టర్ సిరిచందన,డాక్టర్ ప్రహర్ష,సంధ్య లు పిల్లలకు, తల్లిదండ్రులకు పరీక్షలు చేసి తగు సూచనలు ఇచ్చారు,ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ గూళ్ల లక్ష్మణ్ కుమార్,ప్రిన్సిపాల్ జి.మానస, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు..

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### -పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**
అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభి క్షంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మ న్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ వివాహ మహో త్సవాన్ని పురస్కరించుకొని తన నివాసంలో స త్యనారాయణ వ్రతం,గణపతి హోమం నిర్వహిం చిన అనంతరం, అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ, అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో అంతటి సాగర్ దంపతులు, లక్ష్మణ్ దంపతులు తో పాటు మహిళలు, అయ్య ప్ప స్వాములు, అర్చక బృందం తదితరులు పాల్గొ న్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై అఘాయిత్యాలు ఆపాలి

- మారణహోమంపై మేధావులు గళమెత్తాలి
- స్వామి చిన్మయదాసును వెంటనే విడుదల చేయాలి
- హిందువులకు అండగా కదలిన కాషాయదండు




**పెద్దపల్లి, డిసెంబర్05(నినాదం న్యూస్):**
బంగ్లాదేశులో హిందువులపై ముస్లిం మూకలు జరుపుతున్న మారణహోమాన్ని,అఘాయిత్యాలను తక్షణమే ఆపాలని, అన్యాయంగా అరెస్ట్ చేసిన ఇస్కాన్ సన్యాసి చిన్మయ్ కృష్ణదాసుని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హిందూ పరిరక్షణ సమితి ఇచ్చిన బైక్ ర్యాలీకి హిందువులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సమితి జిల్లా కన్వీనర్ మంచాల వరప్రసాద్ మాట్లాడుతూ, 1971లోనే పాకిస్తాన్ అరాచకాలను సహించని ప్రజలు వేరు పడాలని కోరుకున్నారని, భారతదేశ సహకారంతో ప్రస్తుత బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం పొందిందని గుర్తుచేశారు. 89శాతం ముస్లీం జనాభా కలిగిన బంగ్లాదేశ్లో కేవలం 11శాతం హిందువులు మైనారిటీగా వున్నారని, అక్కడ మైనారిటీలుగా ఉన్న హిందువులపై అనేక దాడులు జరుగుతూనే వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, హిందూ మహిళలను అవమానపరచడం లాంటి వేలాది అకృత్యాలు ఇప్పటి వరకు జరుగుతూనే ఉన్నాయని, రిజర్వేషన్ల పేరుతో అల్లరిమూకలు బంగ్లాదేశ్ లో హింసాత్మక ఘటనలకు పాల్పడడంతో ప్రధానమంత్రి షేక్ హసీనా దేశం విడిచి భారతదేశంలోని సురక్షిత ప్రదేశంలో తలదాచుకోవడం ఆ దేశ శాంతి భద్రతల డొల్లతనాన్ని బహిర్గతం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో అక్కడి మైనారిటీలుగా వున్న హిందువులపై హింస కొనసాగుతూనే వుందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ లో వున్న ప్రస్తుత మత ఛాందసవాద ప్రభుత్వం హిందువులపై, హిందుసంస్థలపై పగ పట్టిందని, హిందువుల పక్షాన పోరాడుతున్న ఇస్కాన్ స్వామీజీ కృష్ణప్రభుదాస్ ప్రభుని వారంరోజుల క్రిందటే అరెస్ట్ చేసి, కటకటాల పాలుజేశారని తెలిపారు. ఇదిలా ఉండగా బంగ్లాదేశులో ముస్లీముల దమనకాండకు నిరసనగా ఇచ్చిన పిలుపుకు భారీ మద్దతు లభించింది. బాధిత హిందువులకు అండగా మేమున్నామని పేర్కొంటూ వేలాదిగా హిందువులు బైక్ ర్యాలీలో పాల్గొనడం విశేషం. ఈ ర్యాలీలో కొంపల రాజన్న, మంచాల వరప్రసాద్, రామగిరి శ్రీనివాస్, మీసరి ప్రకాష్, ప్రయాకరావు నాగరాజు, గోపు మోహన్, అయోధ్య రవి, స్వరూప్ కిరణ్ గౌడ్, వియ్యంకర్ సాయి కుమార్, బిజెపి జిల్లా అధ్యఖుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమారపు లావణ్య, శివాజీ, బెజ్జంకి దిలీప్ కుమార్, పోల్సాని సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీలపై చార్జిషీట్ విడుదల చేసిన బీజేపీ



**పెద్దపల్లి, డిసెంబర్05(నినాదం న్యూస్):**
ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిన హామీలపై భారతీయ జనతా పార్టీ పోరుబాట పట్టనుందని,కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక తీరుకు నిరసనగా ఆ పార్టీ గురువారం చార్జిషీట్ విడుదల చేసిందని జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి అన్నారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునిల్ రెడ్డి మాట్లాడుతూ, గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటకట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకి తెలియజేయాలని ఉద్దేశంతో ఛార్జ్ షీట్ విడుదల చేశామన్నారు. ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్థిక సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్ళికి తులంబంగారం ఏమైందని సునీల్ రెడ్డి ప్రశ్నించారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయకూలీలకు రూ.12వేల సాయం ఎటుపోయిందని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2లక్షల నియామకాలు చేపడుతామన్నన్ ముఖ్యమంత్రి యువవికాసంలో భాగంగా విద్యార్థులకు 5లక్షల భరోసా విద్యాకార్డులు ఎప్పుడిస్తారో తేల్చాలన్నారు. ఇల్లులేని వారికి ఇంటి స్థలం, రూ.5లక్షల సహాయం, అంబెడ్కర్ అభయహస్తం ద్వార ఎస్సి, ఎస్టిలకు రూ.12లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడ్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పుడా, అసెంబ్లీ, పార్లమెంట్ కేంద్రమైన పెద్దపల్లిలో పోలీస్ కమిషనరేట్, మెడికల్ కాలేజి హామీల అమలు సంగతేంటన్నారు. పాలకుల అసమర్థత వల్ల జిల్లాకి రావాల్సిన క్యాన్సర్ ఆసుపత్రి మంచిర్యాలకి తరలిపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసలపై ఈనెల 6,7,8 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, బహిరంగసభలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని సునీల్ రెడ్డి తెలిపారు. అంతకుముందు బంగ్లాదేశులో హిందువుల పట్ల మారణహోమానికి వ్యతిరేకంగా హిందు ఐఖ్యవేధిక ఆధ్వర్యంలో చేపట్టిన్ భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యాత్ర ప్రముఖ్ కాసిపేట శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమరపు లావణ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి రవీందర్, మేకల శ్రీనివాస్, కావటి రాజగోపాల్, అమరవది రామన్న, ఉప్పు కిరణ్, వొల్లే తిరుపతి, మత్సగిరి రాము, అజయ్ జంగపల్లి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి సభ ఎమ్మెల్యే బలనిరూపణకేనా



**మంథని డిసెంబర్ 5 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాస్ పేరుతో నిర్వహించిన సభ మంథని ఎమ్మెల్యే బలనిరూపనకా లేక రేవంత్ రెడ్డి కుర్చీకి ఎసరు పెట్టేందుకో అర్థం కావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలో నిర్వహించిన సీఎం సభకు మంథని ఎమ్మెల్యే వంద కోట్లు వెచ్చించారని ఆయన ఆరోపించారు. కేవలం చిన్ని చిన్న అభివృద్ధి పనుల పేరుతో వంద కోట్లతో సభ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆలోచనచేయాలన్నారు. మంథని ఎమ్మెల్యే రాబోయే రోజుల్లో వేల కోట్లు సంపాదించుకోవాలనే ఆలోచనతో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వెచ్చించాడా అని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో యువకులకు ఏమీ చేయకుండా యువ వికాస్ పేరుతో సభ నిర్వహించి కనీసం యువకుల కోసం ఏం చేస్తారనే విషయం కూడా చెప్పక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి సభకు పైసలు ఇచ్చి జనాలను తరలించారని, తన 30ఏండ్ల రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి సభకు ఇలా తరలించడం ఏనాడు చూడలేదని విమర్శించారు. యువ వికాస్ సభ నిర్వహించిన రోజు పెద్దపల్లి జిల్లాకే చీకటి దినమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయాలని సభలతో ప్రజలకు ఒరిందేమీ ఉండదని, ప్రజాపాలనపై దృష్టిసారించి ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు చేయాలని ఆయన హితవు పలికారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో మంథనికి వరాల వరద




**మంథని డిసెంబర్ 5 (నినాదం న్యూస్):**
ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో మంథని ప్రాంత అభివృద్ధికి నిధులు వరదలా వస్తున్నాయని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సీఎం సభ సక్సెస్ కావడం పట్ల ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**యువ వికాస సభ విజయవంతం..**
పెద్దపల్లి పట్టణంలో యువ వికాస సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పిలుపు మేరకు యువ వికాసం సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువకులను తరలించేందుకు కొద్ది రోజుల ముందు నుంచే శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కఠోరంగా శ్రమించారన్నారు. మంథని నియోజకవర్గం నుండి వేలాది మందిని తరలించడంతో సీఎం సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని అన్నారు. అంతేగాకుండా మంథని, గోదావరి నది వద్ద హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు, మంథని శివకిరణ్ గార్డెన్ మీదుగా గంగాపురి వరకు శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.162కోట్లు, ఎక్లాస్ పూర్ నుండి ఖమ్మంపల్లి వరకు రోడ్డు వెడల్పుకు రూ.11.90కోట్లు, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ కు రూ.22.50కోట్లు, గుంజపడుగులో 30పడకల ఆస్పత్రికి రూ.24. 5కోట్లు, పలు గ్రామాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి, తదితర పనులకు భారీగా నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు అసత్య ప్రచారం మానుకోవాలి



**కొమురం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 05(నినాదం న్యూస్):**
భాజపా, భారాస పార్టీలు వాట్సఅప్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలంగాణ గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేసెందుకే ఈ సమావేశం నిర్వహించామన్నారు. గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు అడ్డగోలుగా దోచుకొని రాష్ట్రాన్ని, దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా, రాష్టంలో బీఆర్ఎస్ పార్టీ రెండు కలిసి దోచుకున్నాయన్నారు. నిజం గడప దాటకముందే అబద్ధం ఊరంతా తిరిగి వచ్చినట్టు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిజాయితీ పాలనను భారాస, భాజపా పార్టీలు ఒకటై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు 5000 ఇందిరమ్మ ఇళ్ళు అదనంగా ఇవ్వబోతున్నామన్నారు. సంక్రాంతి తరువాత రైతంగానికి రైతు భరోసా ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. భాజపా అధికారంలో వస్తే 2కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ దండేవిటల్ మాట్లాడుతూ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

## జిడికె 7 ఎల్ఈపి గనిని సందర్శించిన ఏఎల్‌సి



**8ఇంక్లైన్ కాలనీ,ఆర్జీ 2 ఏరియా, డిసెంబర్ 05, (నినాదం న్యూస్):**
జిడికె 7 ఎల్ ఈ పి గనిని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తో కలిసి గనిలో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు, వారు అధికారులతో సమావేశమై కంపెనీ నుండి సత్యనారాయణ కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందే విదంగా చూడాలని తెలిపారు, వారి వెంట ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ. నెహ్రూ, గ్రూప్ ఇంజనీరు చంద్రశేఖర్, ఆఫీషియేటింగ్ మేనేజర్ చంద్ర కుమార్, డివైఎం శ్యామ్ కుమార్,మరియు ఏరియా సెక్యురిటి అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## హెడ్ ఓవర్ మెన్ మృతికి ఆర్జీత్రీ ఓసి1లో సంతాపం



**8 ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 05(నినాదం న్యూస్):**
మంగళవారం నాడు ప్రమాదవశాత్తు మృతి చెందిన హెడ్ ఓవర్మెన్ సత్యనారాయణకు ఆర్జీత్రి ఓసి 1 సైట్ ఆఫీస్ నందు సంతాపం తెలియచేశారు.ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సంతాప సభలో గతంలో మంచి మైనింగ్ సూపర్వైజర్ గా ఓసి1 లో పనిచేసి బదిలీపై వెళ్లి ఆర్జీ2 7ఎల్ఈపి గనిలో మంగళవారం నాడు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన హెడ్ ఓవర్మెన్ సత్యనారాయణ కి నివాళులర్పించారు. గతంలో ఓసి1 లో ఓవర్మెన్ గా పనిచేసి మంచి సూపర్వైజర్ గా పేరు సంపాదించుకొని పదోన్నతి పరీక్షలలో ఉత్తీర్ణులై అండర్ గ్రౌండ్ అనుభవం కోసం బదిలీపై వెళ్లిన సత్యనారాయణ గారు ప్రమాదవశాత్తు గనిలో మృతి చెందడం చాలా విచారకర మన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మౌనం పాటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతితెలిపి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఉదయ్ హరిజన్, రక్షణ అధికారి శ్రీనివాసరావులతో పాటుగా వివిధ యూనియన్ పిట్ కార్యదర్శులు జి.వెంకటస్వామి (ఐఎన్టియుసి), డిటిరావు(ఏఐటియుసి), బి.మల్లారెడ్డి(హెచ్ఎంఎస్), హెడ్ఓవర్మెన్ డి.తిరుపతిరావు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైస్ మిల్ ఆపరేటర్ మృతి





**సుల్తానాబాద్, డిసెంబర్ 05 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్ అ సోసియేషన్ వద్ద రాజీవ్ రహదారిపై గురువారం పెద్దపల్లి పట్టణానికి చెందిన రైస్ మిల్ ఆపరేటర్ ప్రసాద్ (45) ను బూడిద లారీఢీకొట్టగా అక్కడిక క్కడే మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్ కుమార్ తె లిపిన వివరాల ప్రకారం ప్రసాద్ గత కొన్ని సంవ త్సరాలుగా కాట్నపల్లి పరిధిలోని పల్ల ఇండస్ట్రీస్ లో ఆపరేటర్ గా పని చేస్తూ రైస్ మిల్క్ చెందిన గదుల్లో నివాసం ఉంటున్నాడు. వంట చేసేం దుకు కిరాణం సరుకుల కోసం రైస్ మిల్ అసోసియేషన్ పక్కన ఉన్న కిరాణం కు వెళ్లి సరుకులు తీసుకొని తిరిగి వెళుతుండగా ఎస్సారెస్పీ కెనాల్ నుండి క రీంనగర్ వైపు వెళ్తున్న బూడిద లారీ వెనుక నుం డి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఇంకా 16 సంవత్సరాల క్రితం చ నిపోగా ఒకే ఒక కొడుకు సామీ దాస్ (20) హైద రాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కొడు కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కున్నట్లు ఎస్సై తెలిపారు.

శుక్రవారం | తెలంగాణ
6 -12 - 2024
www.ninadam.co.in

# తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం






**హైదరాబాద్,(నినాదం న్యూస్):** యూపీఎస్సీతో సమానంగా టీజీపీ ఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకు రావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంక టేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దే శిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తా మని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్‌ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తా మంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీ ఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటిం చారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్‌గా పనిచేయ డంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీ ఎస్సీ ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగను న్నారు. ఐఏఎస్‌కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా శాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్‌టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

### నగరంలో సుడిగాలి పర్యటన చేసిన

## నగర పాలక సంస్థ కమిషనర్

- మార్కెట్ వాటర్ ట్యాంక్ సమీపంలో గల మరుగుదొడ్లను తనిఖీ
- టవర్ సర్కిల్ ప్రాంతంలో గల్లి గల్లి తిరిగి పారిశుద్ధ్య పనుల పరిశీలన
- పారిశుద్ధ్య పనులపై అధికారులు సిబ్బందికి ఆదేశాలు
- నగర పాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్



**కరీంనగర్, డిసెంబర్ 5(నినాదం న్యూస్):** కరీంనగర్ నగరంలో పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేయాలని నగరపాలక సంస్థ కమిష నర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం రోజు నగరంలోని మార్కెట్ వాటర్ ట్యాంక్ సమీపంలో ప్రజా మరుగు దొడ్లను తనిఖీ చేశారు. టాయి లెట్స్ బ్లాక్‌తో పాటు స్నానపు గదులను పరిశీలించి సైని కాంప్లె క్స్ నిర్వాహ కులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు పవర్ సర్కిల్ ప్రాంతంలో గల్లి గల్లికి సుడిగాలి పర్యటన చేశారు. పవర్ సర్కిల్ ప్రాంతంలోని పరిసరాలను, చెత్త కలెక్షన్ పాయింట్లను తనిఖీ చేసి పరిశీలించారు. మరోవైపు రేకుర్తి ప్రాంతం లోని వరద నీటి కాలువను ఇరిగేషన్ నగరపా లక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందితో కెనాల్ పొడవున కలుపు మొక్కలు చెత్తాచెదారాన్ని స్థానికంగా ఉండి శుభ్రం చేయించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ నగరవ్యాప్తంగా పరి సర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పారిశుద్ధ్య అధికారులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ చెత్త కలెక్షన్ పాయింట్ ఉన్న చెత్తను తరలించడం తో పాటు దోమలు ఈగలు రాకుండా సంబం ధిత ప్రదేశాలను బ్లీచింగ్ వేసి శుభ్రం చేయాల న్నారు. నగర రోడ్లు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చెత్త కనబ డకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం ఎప్పటిక ప్పుడు మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారు లను కోరారు. నగరంలోని ప్రజా మరుగు దొడ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశు భ్రతను పాటించేలా నిర్వాహకులకు తెలియజే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికా రులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ పీఎస్ ఎదుట మాజీ మంత్రి ఎర్రబెల్లి ధర్నా



**హైదరాబాద్:**బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. బంజారాహిల్స్ పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్టేషన్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కలిసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు నేతలు పోలీసులు అడ్డుకున్నారు. అయితే, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టుపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని.. కోర్టుకు పంపకుండా సమ యాన్ని విచారణ పేరుతో వృథా చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యేను కలువకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

- ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు
- మంత్రి కొండా సురేఖ ఆగ్రహం



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయా క కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడు తూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహ రించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు

## భారత్, చైనా మధ్య దౌత్యచర్చలు

### సరిహద్దులో శాంతిపై ఏకాభిప్రాయం

**న్యూఢిల్లీ:** సరిహద్దులో శాంతియుత పరిస్థితులు కొనసాగేలా చూడడమే ప్రధాన అజెండాగా భారత్?, చైనా దౌత్య చర్చలు జరిపాయి. ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు నియంత్రణ చర్యలు కొనసాగించాలని తీర్మానించాయి. గల్వాన్ ఘర్షణల నేపథ్యంలో ఇటీవల కుదిరిన బలగాల ఉపసంహరణ ఒడంబడిక అమలుపై రెండు దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. దిల్లీలో జరిగిన చర్చల అనంతరం భారత విదేశాంగ శాఖ ఈ విషయం వెల్లడించింది. 2020లో జరిగిన ఘర్షణలు, ఆ తర్వాత తలెత్తిన పరిణామాలపై భారత్, చైనా ప్రతినిధులు చర్చించారు. ప్రస్తుతం రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపై సమీక్షించారు. శాంతియుత వాతావరణం కొనసాగాలే చూడడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తీర్మానించారు. ఈ చర్చలకు కొనసాగింపుగా భారత్, చైనా ప్రత్యేక ప్రతినిధులు త్వరలోనే భేటీ కావాలని నిర్ణయించినట్లు విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది.

## సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందారు. బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షోను చూసేందుకు హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు రాగా.. అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట చోటుచే సుకున్నది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి (39) అనే మహి ళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) కింద పడిపోయి జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో సొమ్మసిల్లి పడిపో యారు. వెంటనే తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఓ ప్రైవేట్ దవాఖాన తరలించగా.. చికిత్స పొందు తూ రేవతి మృతి చెందారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌హాస్పిటల్‌కు తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనకు సంబంధించి సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. థియేటర్ యాజమాన్యం సెక్యూరిటీ సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెంద రాని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు సంధ్య థియేటర్ యాజ మాన్యంపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.

## నాకు అదే పెద్ద విజయం : అల్లు అర్జున్



'పుష్ప', 'పుష్ప 2' సినిమాలతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రపంచవ్యాప్తంగా మోత మోగిపోతుంది. ఆ సినిమాలు ఇచ్చిన సక్సెస్‌లు అలాంటివి మరి. కానీ ఈ సినిమాల కంటే కూడా తనకు అసలైన విజయం వేరే ఉందని తెలుపుతూ.. అల్లు అర్జున్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ మ్యాటర్‌లోకి వెళితే.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2 ది రూల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలై రూల్ చేస్తోంది. 'పుష్ప' చిత్రంతో తన సత్తా చాటిన అల్లు అర్జున్, ఇప్పుడు 'పుష్ప 2'తో మరోసారి తన పవర్‌ని బాక్సాఫీస్‌కి పరిచయం చేస్తున్నారు. అయితే 'పుష్ప', 'పుష్ప2'లు ఎంతగొప్పగా విజయాలు సాధించినా కూడా.. అల్లు అర్జున్‌కు మాత్రం వాటికంటే కూడా పెద్ద విజయం ఒకటుంది. అదేంటని అనుకుంటున్నారా? 'పుష్ప 2' విడుదల వేళ తన కుమారుడు అల్లు అయాన్ రాసిన లేఖ. అవును.. ఈ లేఖని ట్విట్టర్ ఎక్స్‌లో షేర్ చేసిన అల్లు అర్జున్ ఇదే తను సాధించిన అతి పెద్ద విజయమని ప్రకటించారు. అల్లు అయాన్ తన స్వ హస్తాలతో 'ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యు నాన్న' అంటూ ఓ లేఖను రాశారు. ఈ లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేసిన అల్లు అర్జున్ ఎమోషనల్ అవుతూ.. ఈ లెటర్ తన హృదయాన్ని హత్తుకున్నట్లుగా పేర్కొన్నారు. ఇంతకీ ఈ లెటర్‌లో ఏముందంటే.. "మీ సక్సెస్ పట్ల నాకు ఎంత గర్వంగా ఉందో చెప్పేందుకు ఈ లెటర్ రాస్తున్నా నాన్న.. ఈరోజు నాకు చాలా ప్రత్యేకం.. ఎందుకంటే ప్రపంచంలోనే ఒక గొప్ప నటుడి సినిమా రిలీజ్ అవుతోంది. నాకు మిక్స్‌డ్ ఎమోషనల్ ఫీలింగ్స్ ఉన్నాయి. పుష్ప 2 సినిమా మాత్రమే కాదు.. సినిమా పట్ల నీకున్న నిబద్ధతని తెలియజేస్తుంది. నా జీవితంలో ఎప్పటికీ నువ్వే హీరో నాన్న. నీకున్న కోట్లాది మంది అభిమానుల్లో నేను ఒకడిని" అంటూ అల్లు అయాన్ ప్రస్తావించాడు. చివరిగా పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ ఈ లెటర్‌లో పేర్కొన్నాడు. కొడుకు అల్లు అయాన్ చిన్న పిల్లాడు రాసిన లేఖ కాబట్టి ఏమైనా తప్పులు ఉంటే పెద్ద మనసుతో అర్థం చేసుకోండి అని అల్లు అర్జున్ పోస్ట్‌లో ప్రస్తావించాడు. ఈ లెటర్ చూసిన బన్ని అభిమానులు లైక్స్‌తో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కాగా, ఈ లేఖలోనే కాదు.. ఇటీవల జరిగిన 'పుష్ప 2' ప్రీ రిలీజ్ వేడుకలోనూ, అల్లు అర్జున్ అటెండ్ అయిన 'అన్‌స్టాపబుల్ షో'లోనూ అల్లు అయాన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. 'పుష్ప తగ్గేదేలే' అంటూ యాక్షన్ చేసి ఫ్యాన్స్‌ను అలరించాడు.

సినిమా నినాదం

## పుష్ప 2తో ఆల్ ఇండియా హిస్టరీ కొట్టావు : రాంగోపాల్ వర్మ



నేషనల్ అవార్డు విన్నర్, టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్'. బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తు న్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. ఇక తెలుగు ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఎదురు చూస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ మూవీపై దిగ్గజ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. పుష్ప 2 ది రూల్ సినిమాతో ఆల్ ఇండి యా ఇండస్ట్రీ హిట్ ఇచ్చినందుకు అల్లు అర్జున్‌తో పాటు చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. అల్లు అర్జున్ ఈజ్ మెగా మెగా మెగా మెగా మెగా స్టార్ అంటూ ఆసక్తికర కామెంట్ చేశారు.

## పూరీ పవర్ ఫిలాసఫీ



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియా లో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే ? పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుం టాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పది మందికి పంచడం పవర్. చాలా విషయాల్లో చాలా మందికి నో చెప్పగల గాలి. కానీ అలా చెప్పకపోవడం పవర్. జీవితంలో ఒంటరిగా ఉండగల గటం పవర్. నాకు పిల్లలు వద్దు అనుకోవడం పవర్. ఒంటరిగా నీతో నువ్వు కూర్చోగలగడం.. నీ నిర్ణయాలు నువ్వు తీసుకోగలగడం. ఎవరి మీద ఆధారపడకుండా బతకడం పవర్. సమస్యలు వస్తే వాటికి దూరంగా పోవ డం పవర్ అవ్వదు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం పవర్. సింపుల్‌గా బత కటం ఎవ్వరిని నొప్పించకుండా ఉండటం. ఇవన్నీ పవర్‌ఫుల్ లక్షణాలు. ఒక రాజ్యాన్ని సృష్టించడానికి మీకు పవర్ కావాలి. అదే రాజ్యాన్ని వదులు కోవడానికి కూడా ఇంకా పవర్ కావాలి. ఈ విషయంలో మంచి ఉదాహ రణ గౌతమ బుద్ధుడు. ఈ మధ్యకాలంలో బుద్ధుడి కంటే ఎక్కువ త్యాగం చేసిన వ్యక్తి ఒకడు ఉన్నాడు.

## అభిమానికి క్షమాపణలు చెప్పిన నానా పటేకర్



ఏడాది కిందట జరిగిన ఒక సంఘటనకు సంబంధించి బాలీవుడ్ విలక్షణ నటుడు నానా పటేకర్ క్షమాపణలు తెలిపాడు. నానా పటేకర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం వన్‌వాస్. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నానాజీ. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన గత ఏడాది ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన సంఘటనపై క్షమాపణలు తెలిపాడు. కాశీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా.. నానా పటేకర్ దగ్గరికి వచ్చి ఓ అభిమాని సెల్ఫీ దిగాలని చూస్తాడు. దీంతో అసహనానికి గురైన నానా యువకుడి తలపై గట్టిగా కొట్టారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నానాపటేకర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన నానా జరిగిన ఘటనపై పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. యువకుడికి క్షమాపణలు చెప్పారు. ఆరోజు నేను షూటింగ్‌లో ఉన్నాను. అందరూ షూటింగ్‌లో ఉండగా.. అతడు వచ్చి ఫొటో తీసుకుంటుంటే కోపంతో కొట్టాను. అది వివాదం అయ్యింది. అతడు షూటింగ్ టైంలో కాకుండా సాధరణ టైంలో వచ్చి ఉంటే ఫొటో ఇచ్చేవాడిని అంటూ నానా చెప్పుకోచ్చాడు.

## ఆ అమ్మాయిలా పోరాడండి : సమంత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు.(

## ఓటీటీలోకి అలియాభట్ జిబ్రా



బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్నీ తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది.

## రష్మిక సినిమాకు స్టార్ హీరో వాయిస్



పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా . చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్. రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తు న్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా-విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్ప టికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. గర్ల్‌ఫ్రెండ్‌కు సపోర్ట్ ఇస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు విజయ్ దేవర కొండ. ఈ మూవీలో చికాగో బ్యూటీ అనూ ఇమ్మా న్యుయేల్ కీ రోల్‌లో కనిపించనుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741